# <u>సాధారణ సర్వ సభ్య సమావేశపు నోటీసు</u>

విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ సర్వ సభ్య సమావేశము, ఎజెండాలో పొందుపరచిన అంశములను చర్చించుటకుగాను ది.31-10-2023 మంగళవారం ఉదయం గం.10.30 ని.లకు విజయవాడ నగరపాలక సంస్థ సభా హాలు నందు జరుగును. కావున, సభ్యులందరూ హాజరు కాగోరుచున్నాను.

నగరపాలక సంస్థ కార్యాలయము, సెక్రటరీ,
విజయవాడ, తేది: 21-10-2023. విజయవాడ నగరపాలక సంస్థ.

## <u>ఎ జెం డా</u>

1/295- ది.31-07-2023 సోమవారం నాడు జరిగిన సాధారణ సర్వ సభ్య సమావేశపు తీర్మానములను ధృవపరచుట గురించి.

2/296- విజయవాడ మునిసిపల్ కార్పోరేషన్ చట్టములోని 122వ సెక్షన్ ననుసరించి వార్డు మెంబర్లు మరియు కో-ఆప్షన్ మెంబర్లచే వేయబడిన ప్రశ్నలు.

3/297- విజయవాడ నగరపాలక సంస్థ, సర్కిల్-1 పరిధిలోని 44వ డివిజన్ లోని గౌరవ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ వెలంపల్లి శ్రీనివాస రావు గారు ఆదేశాల మేరకు 44వ డివిజన్ నందు పార్ధసారధి స్ట్రీట్ నందు సిమెంట్ రోడ్ మరియు CC డ్రైయిన్ నిర్మించవలసిందిగా కోరియున్నారు.

కావున అధికారుల ఆదేశముల ప్రకారము సదరు పనికి అంచనాలు SSR 2023-24 రేట్ల ప్రకారము తయారు చేయగా రూ.76,10,000/-లు వచ్చియున్నది.

| Sl.No. | Name of the work | Estimate Amount Rs. in Lakhs |
|---|---|---|
| 1 | 44వ డివిజన్ నందు పార్ధసారధి స్ట్రీట్ నందు సిమెంట్ రోడ్ మరియు C.C డ్రైయిన్ నిర్మించుట గురించి.<br>సిమెంట్ రోడ్ పొడవు : 583.00mt<br>వెడల్పు : 5.00mt | 76.10 |
| | మొత్తము | 76.10 |

అంచనా విలువ రూ.76,10,000/-లు విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ నిధుల నుండి మంజూరు చేయుటకు మరియు జనరల్ బడ్జెట్ నందు చెల్లించుటకు అనుమతి కొరకు కౌన్సిల్ వారి ఆమోదమునకు ఉంచడమైనది.
(Rc.E6-116576/2023)

4/298- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో 64 నెంబర్లు శానిటరీ డివిజన్లు కలవు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారి ఉత్తర్వుల ప్రకారము క్లీన్ ఆంధ్రప్రదేశ్ ప్రోగ్రాం మరియు సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ 2016

రూల్స్ ప్రకారం మరియు కౌన్సిల్ వారి తీర్మానము ప్రకారం ది.01-01-2022 నుండి గృహస్థుల నుండి మరియు వ్యాపార సముదాయముల నుండి User Fees వసూలు చేయుట జరుగుచున్నది. గృహస్థుల నుండి నెలకు రూ.120/- ల చొప్పున, మురికివాడలలో యున్న గృహస్థుల నుండి నెలకు రూ.30/-ల చొప్పున మరియు వ్యాపార సముదాయముల నుండి వారు వాడకము ప్రకారము User Fee వసూలు చేయడం జరుగుచున్నది.

విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని CIRCLE-II ఏరియా నందు 10,488 నెంబర్లు మరియు CIRCLE-III ఏరియా నందు 6,990 నెంబర్లు వాణిజ్య సముదాయములు కలవు. అందులో CIRCLE-II ఏరియా నందు 1,602 నెంబర్లు మరియు CIRCLE-III ఏరియా నందు 1,626 నెంబర్లు వాణిజ్య సముదాయములు మూసివేయుట / వేరొక ప్రాంతమునకు తరలించుట / 2 సార్లు వచ్చుట వలన సదరు వాణిజ్య సముదాయముల నుండి User Fees వసూలు చేయలేకపోవడం జరుగుచున్నది. సదరు 1,602 + 1,626 నెంబర్లు కంప్యూటర్ డేటా నుండి తొలగించుటకుగాను ది.25-07-2023న కమీషనర్ & డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, వడ్డేశ్వరం, ఆంధ్రప్రదేశ్ వారికి లేఖ వ్రాయగా అందుకు సమాధానముగా ది.28-07-2023న వారి ఉత్తర్వుల యందు గౌ॥ విజయవాడ నగరపాలక సంస్థ కౌన్సిల్ అనుమతితో తిరిగి ప్రతిపాదన పంపవలసినదిగా ఆదేసించియున్నారు.

సదరు కమీషనర్ & డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, వడ్డేశ్వరం, ఆంధ్రప్రదేశ్ వారి ఉత్తర్వులు ది.28-07-2023 ప్రకారము విజయవాడ నగర పాలక సంస్థ పరిధిలోని CIRCLE-II ఏరియా నందు 1,602 నెంబర్లు మరియు CIRCLE-III ఏరియా నందు 1,626 నెంబర్లు వాణిజ్య సముదాయములు మూసివేయుట వలన, వేరొక ప్రాంతమునకు తరలించుట వలన మరియు 2 సార్లు వచ్చుట (Double Entry) వలన సదరు వాణిజ్య సముదాయములను కంప్యూటర్ డేటా నుండి తొలగించుటకు గాను కౌన్సిల్ వారిని కోరుచున్న ఆఫీసు సూచన చదవడమైనది.

(ఆర్.సి. ఎఫ్10-114820/2022)

5/299- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని ఉద్యానవన శాఖ నందు **APCOS** వర్కరుగా పనిచేయుచున్న శ్రీ D.రామస్వామి, S/o.నూకయ్య **APCOS ID: 105518072, CFMS ID: 1008642519, ది.29-05-2022** న మరణించినారు.

శ్రీమతి **D.రాములమ్మ, W/o.శ్రీ D.రామస్వామి (Late)** తన భర్త మరణించినందున, ప్రభుత్వం వారి ఉత్తర్వుల ప్రకారము నష్ట పరిహారము (ఎక్స్ గ్రేషియా) క్రింద రూ.**2,00,000/-**లు మరియు **APCOS** ద్వారా ఉద్యోగము కల్పించవలసినదిగా కోరినారు.

ఇందుమూలముగా తెలియచేయునది ఏమనగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వము వారి ఉత్తర్వులు **G.O.Ms.No.25 (FINANCE) HR.I-Plg. & Policy, Dt.18-02-2019** ప్రకారము ఎవరైనా కాంట్రాక్టు మరియు అవుట్ సోర్సింగ్ వర్కరు మరణించిన యెడల రూ.**2,00,000/-**లు (రెండు లక్షలు రూపాయలు) నష్ట పరిహారముగా (ఎక్స్ గ్రేషియా) గా చెల్లించవచ్చునని తెలిపియున్నారు.

కావున, సదరు ప్రభుత్వము వారి ఉత్తర్వులు ప్రకారము రూ.**2,00,000/-** లు (రెండు లక్షలు రూపాయలు) నష్ట పరిహారము (ఎక్స్ గ్రేషియా) చెల్లించుటకు గాను కౌన్సిల్ వారిని కోరుచున్న ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.H1-117735/2023)

6/300- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని ఉద్యానవన శాఖ నందు APCOS వర్కరుగా పనిచేయుచున్న శ్రీమతి K.శివమ్మ, W/o. K.భాస్కర్ రావు, APCOS ID - 10513143, ది.26-01-2023 న మరణించినారు.

శ్రీ K.భాస్కర్ రావు, H/o. శ్రీమతి K.శివమ్మ తన భార్య మరణించినందున, ప్రభుత్వం వారి ఉత్తర్వుల ప్రకారము నష్ట పరిహారము (ఎక్స్ గ్రేషియా) క్రింద రూ.2,00,000/- లు మరియు APCOS ద్వారా ఉద్యోగము కల్పించవలసినదిగా కోరినారు.

ఇందుమూలముగా తెలియచేయునది ఏమనగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వము వారి ఉత్తర్వులు G.O.Ms.No.25 (FINANCE) HR.I-Plg. & Policy, Dt.18-02-2019 ప్రకారము ఎవరైనా కాంట్రాక్టు మరియు అవుట్ సోర్సింగ్ వర్కరు మరణించిన యెడల రూ.2,00,000/- లు (రెండు లక్షలు రూపాయలు) నష్ట పరిహారముగా (ఎక్స్ గ్రేషియా) గా చెల్లించవచ్చునని తెలిపియున్నారు.

కావున, సదరు ప్రభుత్వము వారి ఉత్తర్వులు ప్రకారము రూ.2,00,000/- లు (రెండు లక్షలు రూపాయలు) నష్ట పరిహారము (ఎక్స్ గ్రేషియా) చెల్లించుటకు గాను కౌన్సిల్ వారిని కోరుచున్న ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.H1-117441/2023)

7/301- విజయవాడ నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం సర్కిల్-3 AE-5 (WS) సెక్షన్ నందు ఔట్ సోర్సింగ్ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వర్కర్ గా పని చేయుచున్న శ్రీ మేడ మాణిక్యాలరావు, జక్రయ్య వీధి బాడవపేట నందు డ్రైనేజీ మ్యాన్ హోల్ క్లియర్ చేయుచుండగా ప్రమాదవశాత్తు అందులో పడి మరణించినారు. సదరు సంఘటన ది.15-07-23 సాయంత్రం జరిగినది.

కావున శ్రీమతి మేడ యశోద, W/o. మేడ మాణిక్యాలరావు గారికి అదనపు ఎక్స్ గ్రేషియా క్రింద రూ.5,00,000/- (అక్షరాల రూపాయలు ఐదు లక్షలు) కార్పోరేషన్ జనరల్ ఫండ్స్ నుండి చెల్లించుటకు గాను ది.17-08-2023న గౌరవ మేయర్ గారు కౌన్సిలు వారి అనుమతికి లోబడి ముందస్తుగా ఆమోదించి ఉన్నారు.

కావున గౌరవ మేయర్ గారు ది.17-08-2023న కౌన్సిలు వారి అనుమతికి లోబడి ముందస్తుగా ఆమోదించిన చర్యను ర్యాటిఫై చేయటకు కౌన్సిలు వారి ముందు ఉంచటమైనది.

(ఆర్.సి. ఇ.ఇ-౩-112472/2023)

8/302- శ్రీ యం.రాజ్ కుమార్ గారు విజయవాడ నగరపాలక సంస్థలో ప్రస్తుతము అసిస్టెంట్ కమీషనర్-3 గా సర్కిల్ – 3 నందు పనిచేయుచున్నానని తాను 1983లో సర్వీసులో చేరినాననియు, ఇప్పటికి 39 సంవత్సరముల సర్వీసు పూర్తి చేసినందున స్వచ్ఛంద పదవీ విరమణ పొందుటకు నిర్ణయించుకొనినానని కనుక తనను ది:30-11-2023 నుండి అమలయ్యే విధముగా స్వచ్ఛంద పదవీ విరమణ చేయుటకు అనుమతించవలసినదిగాను, సదరు అర్జీని రూల్ నెం.44 ఆఫ్ Andhra Pradesh State Revised Pension Rules ప్రకారము నోటీసుగా భావించి స్వచ్ఛంద పదవీ విరమణకు అనుమతించవలసినదిగా కోరియున్నారు.

Andhra Pradesh State Revised Pension Rules.44 ప్రకారము ఎవరైనా ఉద్యోగి 33 సంవత్సరముల సర్వీసు లేదా 58 సంవత్సరముల లోపు వయస్సు ఉన్న యెడల స్వచ్ఛంద పదవీ విరమణకు అర్హత కలిగియుండుదురు. సదరు అర్జీదారుడైన శ్రీ యం.రాజ్ కుమార్ గారు ది:05-12-1983వ తేదీన రికార్డు అసిస్టెంట్ గా సర్వీసులో చేరియున్నారు. దరిమిలా జూనియర్ అసిస్టెంట్ గా, సీనియర్ అసిస్టెంట్, సూపరింటెండెంట్, రెవెన్యూ ఆఫీసర్ మరియు అసిస్టెంట్ కమీషనర్ గా పదోన్నతి పొందినారు. ప్రస్తుతము అసిస్టెంట్ కమీషనర్-3 గా విధులు నిర్వర్తించుచున్నారు. ఇప్పటికి 39 సంవత్సరముల సర్వీసు పూర్తి అయివున్నది. వారి పుట్టిన తేది 02-03-1962 గా నమోదై యున్నది. వారికి సాధారణ పరిస్థితులలో ది:31-03-2024 వరకు సర్వీసు మిగిలియున్నది. పై పేర్కొన్న రూలు 44 ప్రకారము 3 నెలల ముందస్తు నోటీసు జారీ చేసియున్నందున, 39 సంవత్సరముల సర్వీసు పూర్తి అయివున్నందున వారు స్వచ్ఛంద పదవీ విరమణకు అర్హులు.

పై స్వచ్ఛంద పదవీ విరమణ అర్జీపై పునరాలోచించుకొనుటకుగాను ది:23-09-2023న నోటీసు జారీ చేసిన దరిమిలా ది:04-10-2023న వారి లేఖ ద్వారా సదరు స్వచ్ఛంద పదవీ విరమణ నిర్ణయాన్ని శ్రీ యం.రాజ్ కుమార్ గారు ధృవీకరించియున్నారు. అసిస్టెంట్ కమీషనర్ పోస్టు నియామక అధికారము ప్రభుత్వము వారిదైనందున వారికి లేఖ ద్వారా తెలియజేయడమైనది.

అర్జీదారుడు ప్రస్తుతము సర్కిల్-3 సెక్షన్ నందు అసిస్టెంట్ కమీషనర్-3గా విధులు నిర్వర్తించుచున్నందున శ్రీ యం. రాజ్ కుమార్, అసిస్టెంట్ కమీషనర్-3 వారిని ది:30-11-2023 సాయంత్రము నుండి స్వచ్ఛంద పదవీ విరమణ చేయుటకుగాను కోరుచున్న ఆఫీసు వారి సూచనను ఆమోదము కొరకు ఉంచడమైనది.

(C1-116190/2023 -- ENo.43160)

**శ్రీ ఉమ్మడి వెంకటేశ్వర రావు (చంటి), 52వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

9/303- విజయవాడ నగరం లోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఎంతో మంది కళాకారుల విగ్రహాలను పెట్టి వారి యొక్క గణకీర్తిని చాటుతున్నాము, అలాగే అక్కినేని నాగేశ్వరరావు గారు కూడా చాలా మంచి కళాకారుడు. ఆయన షుమారు 253 సినిమాలలో నటించిన వ్యక్తి మరియు అన్ని యూనివర్సిటీలకు అప్పటిలోనే విరాళాలు అందించిన వ్యక్తి. ప్రకృతి వైపల్యాలలో ప్రజలకు ఎక్కడ నష్టం జరిగినా వారికి సహాయం చేసిన వ్యక్తి ఆయన. కావున, వారి విగ్రహం కూడా తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

***(కౌన్సిల్ వారి తీర్మానము నెం.255, తేది.31-07-2023 నందు వాయిదా వేయడమైనది)***

**శ్రీమతి గోదావరి గంగ, 47వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

10/304- 47వ డివిజన్ లోని K.L.రావు నగర్ 4వ వీధి డోర్ నెం.5-7/4-1 నుండి 5-7/4-9 మరియు 5-7/4-11 నుండి 5-7/4-25/1 గల వీధికి కీర్తిశేషులు "మద్దిరాల వసంతరావు" గారి పేరు నామకరణం చేయవలసినదిగా, డోర్ నెం.5-7/6-1 నుండి 5-7/6-18 గల వీధికి కీర్తి శేషులు "దేరంగుల గోవిందమ్మ" గారి పేరు నామకరణం చేయవలసినదిగా & డోర్ నెం.5-7/2-22 నుండి 5-7/7-40 మరియు 5-7/1-21 నుండి 5-7/7-41 గల వీధికి కీర్తిశేషులు "వరకాల ఆదాం" గారి పేరు నామకరణం చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి బంకా శకుంతలా దేవి, 25వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

11/305- గీతామందిరం CC రోడ్డు చాలా సం.ల క్రితం వేసిన రోడ్డు. ప్రస్తుతం సదరు రోడ్డు పగుళ్ళతో ఎత్తు పల్లాలలో అధ్వాన్నముగా వున్నది.

వెంటనే సదరు ప్రాంతమును పరిశీలించి రోడ్డు వేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

12/306- స్థానికంగా వున్న 'అయన్న నాయుడు' వారి వీధి పల్లంగా వుండి వర్షం వచ్చినపుడు మురికికూపంగా వుంటుంది.

అధికారులు వెంటనే స్పందించి సదరు వీధి మెరక చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ బోయి సత్యబాబు, 50వ వార్డు మెంబరు & CPM ఫ్లోర్ లీడర్ గారి ప్రతిపాదనలు:**

13/307- విజయవాడ నగరపాలక సంస్థ బడ్జెట్ నుండి 50వ డివిజన్ అభివృద్ధి పనులకు కార్పొరేటర్ కి కేటాయించబడిన బడ్జెట్ నిధుల ద్వారా జెండా చెట్టు వద్ద 50వ డివిజన్ "కమ్యూనిటీ హాలు నిర్మాణం" వెంటనే పూర్తి చేయుటకు తగు చర్యలు చేపట్టవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

14/308- విజయవాడ నగరపాలక సంస్థ 50వ డివిజన్ గొల్లపాలెంగట్టు కొండ ప్రాంతంలో క్వారీ ఉన్నది. వర్షాకాలంలో వర్షాలకి క్వారీ కొండరాళ్ళు జారి నివాస గృహాలపై పడి ప్రమాదాలు జరుగుచున్నవి.

కావున క్వారీ ప్రాంతంలో కొండరాళ్ళు నివాస గృహాలపై జారిపడకుండా నివారించుటకు ఐరన్ రివిటింగ్ మెష్ ఏర్పాటు చేయుటకు తగు చర్యలు చేపట్టవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

**శ్రీ నెలిబండ్ల బాలస్వామి, 23వ వార్డు మెంబరు & TDP ఫ్లోర్ లీడర్ గారి ప్రతిపాదనలు:**

15/309- విజయవాడ నగరంలో ప్రధానమైన రహదారి "మహాత్మా గాంధీ" రోడ్డు (బందరు రోడ్డు). కానీ, ఈ రహదారి లో ఎక్కడా కూడా మహాత్ముని విగ్రహం లేదు. పేరు మహాత్మా గాంధీ రోడ్డు గానీ విగ్రహం లేదు. ఈ రహదారి రాష్ట్రపతి నుండి ప్రధానమంత్రి మరియు ముఖ్యమంత్రులు, గవర్నర్లు, మంత్రులు ఎంతోమంది ప్రముఖులు తిరిగే రహదారి కావున ఈ రోడ్డులో జాతిపిత మహాత్మాగాంధి కాంస్య విగ్రహం పెట్టాలని ప్రతిపాదించుచున్నాను.

16/310- 23వ డివిజన్ లో చాలా చెట్లు కుంగిపోయి వంగిపోయి పడిపోవడానికి సిద్ధంగా ఉన్నాయి. గతంలో అనేక చెట్లు పడిపోయి ప్రమాదాలు కూడా సంభవించినాయి. కావున Horticulture వారు డివిజన్ లోని అన్ని చెట్లను పరిశీలించి అన్ని చర్యలు తీసుకొని ప్రజలకు ఆస్తులకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా చూడవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి బంకా శకుంతలా దేవి, 25వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

17/311- 25వ డివిజన్ నందు గల ఐయ్యం నాయుడు వీధి రోడ్డు పైన నీరు నిలుచుచున్నందున పాత C.C రోడ్డు బాగా పాడై ప్రజలు ఇబ్బంది పడుచున్నారు. కావున C.C రోడ్డు నిర్మించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

18/312- 25వ డివిజన్ నందు గల గీతా మందిర్ రోడ్డు గతంలో వేసినటువంటి రోడ్డు పాడైపోయినది. కావున C.C రోడ్డు నిర్మించవలసినదిగా కోరుచూ ప్రతిపాదించడమైనది.

**శ్రీమతి చెన్నుపాటి ఉషారాణి, 8వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

19/313- 8వ డివిజనులో Revenue colony park road నకు ఎటువంటి పేరు లేనందున స్థానికుల కోరిక మేరకు Late Kusumanchi Venkateswarlu (కీ.శే. కుసుమంచి వేంకటేశ్వర్లు) గారి పేరున వీధికి నామకరణము చేయవలసినదిగా స్థానికులు కోరినారు. మరియు వారి అర్జీని దీనితో జతపరచి ఇచ్చినారు. కావున ఈ వీధికి "కుసుమంచి వేంకటేశ్వర్లు వీధి" గా పేరు పెట్టవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ అడపా శేషగిరి, 20వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

20/314- కీ.శే. బర్మా సీతారామయ్య డిప్యూటీ మేయర్ గా నగర ప్రజలకు సుపరిచితుడు.

కృష్ణలంక లో నివసించిన బర్మా సీతారామయ్య కార్పొరేటర్ గా సేవలందించినారు. టాక్సీ, లారీ, ఆటో వర్కర్స్ యూనియన్ కు అధ్యక్షులుగా వ్యవహరించినారు. పేద ప్రజలకు అందుబాటులో వున్న వ్యక్తి.

మరణించి 20 సం.లు పూర్తి అవుచున్న సందర్భముగా కృష్ణలంక సబ్-వే నుండి బందరు రోడ్డులోకి వెళుతున్నప్పుడు గతంలో కాపు సంఘం కార్యాలయం ఆయన ఆధ్వర్యంలో వున్న సదరు స్థలంలో "విగ్రహము" ను నిర్మించుటకు ఆయన అభిమానులు కోరియున్నారు. కావున వీలైనంత త్వరలో అనుమతులు ఇప్పించ కోరుచూ ప్రతిపాదించుచున్నాను.

21/315- రంగ స్థల కళాకారుడు కీ.శే. ఆచంట వెంకటరత్నం నాయుడు గారు NTR జిల్లాలో పుట్టి ప్రపంచంలో అనేక ప్రదేశాలలో రంగ స్థల ప్రదర్శనలు చేసియున్నారు.

రాష్ట్రపతి గారితో పురస్కారాలు పొందియున్నారు. అటువంటి మహోన్నత వ్యక్తి బస్ట్ సైజు విగ్రహమును తుమ్మలపల్లి కళాక్షేత్రంలో కీ.శే. S.V.రంగారావు గారి విగ్రహం దగ్గరలో గల ఖాళీ స్థలం వద్ద విగ్రహమును నిర్మించుటకు అనుమతిని ఇప్పించవలసినదిగా ఆయన అభిమానులు కోరియున్నారు. కావున ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ నెలిబండ్ల బాలస్వామి, 23వ వార్డు మెంబరు & TDP ఫ్లోర్ లీడర్ గారి ప్రతిపాదన:**

22/316- 23వ డివిజన్ గవర్నరుపేటలో చాలా చోట్ల కల్వర్టులు రోడ్డు కంటే ఎక్కువ ఎత్తు, కొన్ని చోట్ల కుంగిపోయి ముఖ్యంగా గవర్నరుపేట "పెద్దిభొట్ల వారి వీధి" బీసెంట్ రోడ్డు, గోపాలరెడ్డి రోడ్డు, దున్నావారి వీధులలో ఇలా చాలా చోట్ల కల్వర్టులు పాడైపోయి స్థానిక ప్రజలు వాహనదారులకు తీవ్ర ఇబ్బందులతో పాటు ప్రమాదాలు జరుగుతున్నాయి. కావున వీటిని సరిచేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి పుప్పాల నర్సకుమారి, 21వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

23/317- 21వ డివిజన్ లో కార్పొరేటర్ గా గెలిచి డిప్యూటీ మేయర్ గా విజయవాడ నగర ప్రజలకు సుపరిచితుడు అమరజీవి కీ.శే. బర్మా సీతారామయ్య కుటుంబ సభ్యులు, అభిమానులు కోరిన మేరకు శిలా విగ్రహమును నిర్మించుటకు పర్మిషన్ ఇప్పించవలసినదిగా కోరియున్నారు.

లారీ వర్కర్స్ యూనియన్, ఆటో టాక్సీల యూనియన్ లకు గౌ. అధ్యక్షులుగా చాలా సం.లు చేసియున్నారు. కృష్ణలంక సబ్-వే నుండి బందరు రోడ్డునకు వెళ్ళు మార్గములో గతంలో కాపు సంఘం ఆఫీసు కలదు. సదరు స్థలములో విగ్రహము నిర్మించుటకు పర్మిషన్ ఇప్పించవలసినదిగా కోరియున్నారు.

దీనివలన సదరు ప్రాంతంలో ట్రాఫిక్ నకు ఎటువంటి ఇబ్బందికర పరిస్థితులు ఉండవు. కావున సదరు ప్రాంతములో విగ్రహ నిర్మాణమునకు అనుమతించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి షేక్ రహమతున్నీసా, 38వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

24/318- 38వ డివిజన్ నందు కనకదుర్గ ఫ్లై-ఓవర్ క్రింద F20 పార్కులో గాంధీజీ విగ్రహం ఏర్పాటు చేసుకునేందుకు వాసవి క్లబ్ విజయవాడ లోటస్ లెజెండ్ కమ్యూనిటీ వారు ముందుకు వచ్చినారు. గాంధీ విగ్రహం వలన మాకు, మా డివిజన్ ప్రజలకు ఎంతో ఉపయోగం వున్నది. మాపై దయ ఉంచి ఈ యొక్క పార్కులో గాంధీ విగ్రహం ఏర్పాటుకు మాకు అనుమతి ఇవ్వవలసినదిగా ప్రతిపాదించుచున్నాను..

**శ్రీమతి గంగ గోదావరి, 47వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

25/319- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని పశ్చిమ నియోజక వర్గము నందు గల 47వ డివిజన్ నందలి K.L.రావు నగర్, 4వ లైను డోర్ నెం.5-7/4-1 నుండి 5-7/4-9 మరియు 5-7/4-15 నుండి 5-7/4-25/1 వరకు గల వీధికి "మద్దిరాల వసంతరావు వీధి" అను పేరును నామకరణ చేయవలసినదిగా కోరుచున్నాము. మద్దిరాల వసంతరావు గారు మరియు వారి పూర్వీకులు ఈ వీధిలో షుమారు 40 ఏళ్ల పైబిలుకు K.L.రావు నగర్ ఏర్పడిన నాటి నుండి ఇదే ప్రాంతములో నివసించుచూ ఈ ప్రాంతములో కనీస అవసరాలైన త్రాగునీరు, రోడ్లు, కరెంటు, మరుగుదొడ్లు, వగైరా అన్ని వసతులు కల్పించుకొనుటలో నగరపాలక సంస్థ అధికారులతోను, వివిధ పార్టీల నగర నాయకులతోను చర్చించి మౌళిక వసతుల కల్పనలో ఆయన వంతు పాత్రను నిర్వహించినారు.

కావున K.L.రావు నగర్, 4వ లైను డోర్ నెం.5-7/4-1 నుండి 5-7/4-9 మరియు 5-7/4-15 నుండి 5-7/4-25/1 వరకు గల వీధికి **"మద్దిరాల వసంతరావు వీధి"** అను పేరును నామకరణ చేయవలసినదిగా ఆ వీధి నివాసస్తులు. ఏకగ్రీవముగా కోరియున్నారు గనుక పై వీధి పేరును ప్రతిపాదించుచున్నాను.

26/320- విజయవాడ నగరపాలక సంస్థ పరిధి నందు 47వ డివిజన్ లో గల K.L.రావు నగర్ నందలి 6వ లైను, డోర్ నెం.5-7/6-1 నుండి 5-7/6-10 మరియు 5-7/6-11 నుండి 5-7/6-17 వరకు గల వీధి లోని గృహ యజమానులందరూ కలసి సదరు వారి గృహములకు సంబంధించి అడ్రసు విషయములో స్పష్టత కొరకు వారి వీధికి పేరు విషయములో ఒక నిర్ణయానికి వచ్చి శ్రీమతి దేరంగుల గోవిందమ్మ గారి కుటుంబం ఈ ప్రాంతములో షుమారు 55 సంవత్సరాల నుండి నివసిస్తూ ప్రాంత నివాసస్తులకు వివిధ రకాల సేవలందించడం ద్వారా ప్రజల కనీస అవసరాల కొరకు తమ వంతు సహాయ సహకారములు అందించినారు గాన అందరమూ ఏకగ్రీవముగా వారి వీధికి **"దేరంగుల గోవిందమ్మ వీధి"** అను పేరును ఖరారు చేసుకుని యున్నాము.

కావున డోర్ నెం.5-7/6-1 నుండి 5-7/6-10 మరియు 5-7/6-11 నుండి 5-7/6-17 వరకు గల వీధికి **"దేరంగుల గోవిందమ్మ వీధి"** అను పేరును నామకరణ చేయవలసినదిగా ఆ వీధి నివాసస్తులు ఏకగ్రీవముగా కోరియున్నారు గనుక పై పేరును ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ మండేపూడి ఛటర్జీ, 37వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

27/321- 37వ డివిజన్ నందు గల "మజ్జి వారి వీధి" రోడ్డు పాడైపోయి గుంటలు పడి ప్రజలు చాలా ఇబ్బందికి గురి అవుతున్నారు. కావున దయచేసి కొత్త రోడ్డు నిర్మాణం చేయించవలసినదిగా ప్రతిపాదన చేయుచున్నాను.

28/322- 37వ డివిజన్ నందు గల "వరే రామన్న వీధి" రోడ్డు పాడైపోయి గుంటలు పడి ప్రజలు చాలా ఇబ్బందికి గురి అవుతున్నారు. కావున దయచేసి కొత్త రోడ్డు నిర్మాణం చేయించవలసినదిగా ప్రతిపాదన చేయుచున్నాను.

29/323- 37వ డివిజన్ లో అంగన్ వాడీ సెంటర్ లేనందువలన ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. డివిజన్ నందు గల "దళవాయి సుబ్బరామయ్య స్కూల్" లో చాలా గదులు ఖాళీగా ఉన్నాయి. కావున దయచేసి ఆ స్కూల్ నందు అంగన్ వాడీ కేంద్రం ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను..

**శ్రీమతి టి.జమల పూర్ణమ్మ, కో-ఆప్టెడ్ మెంబరు గారి ప్రతిపాదనలు:**

30/324- విజయవాడ నగరపాలక సంస్థ 57వ డివిజన్ చనుమోలు వెంకట రావు ఫ్లై-ఓవర్ వంతెన క్రింద ఉన్న శ్రీకృష్ణనగర్ గంగానమ్మ వీధి వద్ద ఉన్న డోర్ నెం.4-4-1/1 F నుండి 4-4-1/9 A వద్ద ఉన్న నల్లగోర్ల బ్రహ్మేశ్వర రావు గారి ఇంటి వరకు మెరక లేపి C.C రోడ్డు వేయవలసినదిగా కోరుచున్నాను. ఈ ఏరియా లో చిన్న చిన్న ఇండస్ట్రీలు కూడా ఉన్నవి. ఇంకా బాగా అభివృద్ధి చెందాలంటే C.C రోడ్డు వేయవలసిన అవసరము యున్నది. కావున ప్రతిపాదించుచున్నాను.

31/325- విజయవాడ నగరపాలక సంస్థ 57వ డివిజన్ చనుమోలు వెంకట రావు ఫ్లై-ఓవర్ వంతెన క్రింద ఉన్న శ్రీకృష్ణనగర్ 57/223/236 వద్ద నుండి డోర్ 57/245/236 వరకు ఎలక్ట్రికల్ పోల్స్ వేసి అన్ని గృహాలకు (ప్లాట్లకు) కరెంటు కనెక్షన్లు ఉన్నవి. కానీ ఈ ఎలక్ట్రికల్ పోల్స్ కు వీధి లైట్లు ఏర్పాటు చేయలేదు. దశాబ్దాల కాలము దాటినా ఇక్కడ నివాసితులు చీకటి పడితే ఇంటిలో నుండి బయటకు రావటానికి భయభ్రాంతులకు గురి అవుతున్నారు. ఈ ఏరియాలో చిన్న చిన్న ఇండస్ట్రీలు కూడా ఉన్నవి. ఇంకా అభివృద్ధి చెందాలంటే రాత్రులు చీకటిమయముగా ఉండే ప్రాంతములో సిద్ధముగా ఉన్న ఎలక్ట్రికల్ పోల్స్ కు వీధి లైట్లు వేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

.

**శ్రీమతి వల్లభనేని రాజేశ్వరి, 26వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

32/326- 26వ డివిజన్ లో కల UGD Pipe line పాడైపోయి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఇది ప్రజారోగ్యానికి సంబంధించిన విషయం కావున వెంటనే UGD Pumping ను Hindi College రోడ్డు నుండి పునరుద్దరించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

.

33/327- 26వ డివిజన్ లోని పటేల్ రోడ్డు పాడైపోయి ప్రజలు ఇబ్బందులకు గురి అవుతున్నారు. కావున B.T రోడ్డు వేయవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

**శ్రీ ముసునూరు సుబ్బారావు, కో-ఆప్టెడ్ మెంబరు గారి ప్రతిపాదన:**

34/328- 3వ డివిజన్ లో నూతనంగా ఏర్పడిన కనకదుర్గా నగర్ కాలనీ లోని చిన్న చిన్న అంతర్గత రోడ్లు అనగా 5, 7, 8, 10, 14, 18 నంబర్లు గల రోడ్లు మట్టి రోడ్లు గా వుండి నడవడానికి కూడా ప్రజలు చాలా ఇబ్బందులు పడుచున్నారు. సదరు మట్టి రోడ్లు కూడా స్థానిక ప్రజలే చందాల ద్వారా వచ్చిన డబ్బుతో నిర్మించుకోవడం జరిగినది. కావున సదరు వీధులు మొత్తం 460 మీటర్లను తారు రోడ్డుగా వెయ్యగలందులకు ప్రతిపాదించుచున్నాను. ఈ ప్రతిపాదనను సభ్యులందరూ అత్యవసరంగా భావించి ఆమోదించగలరని ప్రతిపాదించుచున్నాను..

**కుమారి భీమిశెట్టి ప్రవల్లిక, 3వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

35/329- 3వ డివిజన్ కి చెందిన శ్రీరామచంద్రనగర్ కాలనీ నందు వైభవ విలాస్ రోడ్డు మరియు కొండయ్య గారి రోడ్డు ఎన్నో సంవత్సరాలుగా రోడ్డు లేకపోవటంతో వర్షానికి నీళ్ళు చేరిపోయి స్థానికులు చాలా ఇబ్బంది పడుతున్నారు. కావున పై గల రోడ్లను వేయవలసినదిగా కోరుతూ ప్రతిపాదిస్తున్నాను.

36/330- 3వ డివిజన్ కి చెందిన గుణదల ప్రాంతంలోని ESI హాస్పటల్ రోడ్డు నందు వ్యాయామశాల (Gym) శిధిలావస్థకు చేరుకున్నది. కావున దాన్ని బాగుచేసి New Equipment ని ఏర్పాటు చేయవలసినదిగా కోరుతూ ప్రతిపాదిస్తున్నాను.

37/331- 3వ డివిజన్ కి చెందిన గుణదల సెంటర్, పుల్లేటి కట్ట రోడ్డు, విజయనగర్ కాలనీ ప్రాంతాలలో B.T ప్యాచ్ వర్క్ చేయవలసినదిగా కోరుతూ ప్రతిపాదిస్తున్నాను.

**శ్రీ కలపాల అంబేద్కర్, 5వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

38/332- 5వ డివిజన్ లోని ఫిల్మ్ కాలనీ నందు క్రాస్ రోడ్లు – 2, మెయిన్ రోడ్లు – 3 ; మొత్తం 5 రోడ్లను నిర్మించవలసినదిగా కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

39/333- 5వ డివిజన్ లోని LIC కాలనీ రోడ్డు నెం.1, మరియు A.V టవర్స్ నుండి సాయి టవర్స్ వరకు 2 రోడ్లు చాలా అధ్వాన్నంగా వున్నవి. రోడ్లు గుంటలు పడి స్థానిక కాలనీ ప్రజలు చాలా ఇబ్బంది పడుచున్నారు. కావున 1) L.I.C కాలనీ – 1 మరియు 2) A.V టవర్స్ నుండి సాయి టవర్స్ వరకు ఉన్న రోడ్లకు డ్రైనేజీ నిర్మించి C.C రోడ్లు నిర్మించవలసినదిగా కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ వెంకట సత్యనారాయణ, 18వ వార్డు మెంబరు & YSRCP ఫ్లోర్ లీడర్ గారి ప్రతిపాదనలు:**

40/334- మొగల్రాజపురం నందు గత 45 సం.లు నుండి నివాసం ఉంటున్నటువంటి మాజీ MLC మరియు మునిసిపల్ కార్పోరేషన్ నందు మాజీ కార్పొరేటర్ గా ఉన్నటువంటి గౌ. జల్లి విల్సన్ గారు స్థానిక మొగల్రాజపురం లోని స్థానికుల అభ్యర్ధన మేరకు Dr.No.32-23-6 నుండి 32-23-3 వరకు Dr.No.32-11-33 నుండి 32-11-35/8 వరకు ఉన్నటువంటి వీధినకు "జల్లి విల్సన్ వీధి" గా నామకరణం చేయవలసినదిగా కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

41/335- రాణిగారితోట లోని వీధినకు Dr.No.41-28/2-31 to 54 నుండి 41-28/2-30 to 12 వరకు ఉన్నటువంటి వీధినకు "కొండ ఆనందరావు వీధి" గా నామకరణం చేయవలసినదిగా కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

42/336- పటమట హై స్కూల్ రోడ్డు నందు బందరు రోడ్డు ముఖముగా మాజీమంత్రి వర్యులు ఐదు సార్లు శాసన సభ్యులుగా చేసిన గౌ. శ్రీ దేవినేని రాజశేఖర్ (నెహ్రూ) గారి విగ్రహాన్ని స్థానికులు వారి స్వంత నిధులతో ఏర్పాటు చేయుటకు తమ సమ్మతిని తెలియజేయుటకు, తగు చర్యలు తీసుకొనవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**<u>శ్రీ తంగిరాల రామిరెడ్డి, 17వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:</u>**

43/337- 17వ డివిజన్ లో సైడు కాలువలు నిర్మించి చాలా సంవత్సరాలు అయినందున మురుగునీరు ప్రవహించుటకు ఆటంకం కలుగుచున్నది. కొన్ని కాలువలు లోతు తగ్గించి వాటిని సరి చేయవలసినదిగా కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

44/338- 17వ డివిజన్ లో 1) బాపనయ్య నగర్ మెయిన్ రోడ్డు 2) ఉల్లిపాయల రోడ్డు 3) వాటర్ ప్లాంటు రోడ్డులను B.T రోడ్లుగా కొత్తవి నిర్మించవలసినదిగా కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

45/339- 17వ డివిజన్ లో కల్వర్టులు దగ్గర రోడ్లు మరియు డివిజన్ లోని అక్కడక్కడ రోడ్లు పాడైనందున స్థానిక ప్రజలు చాలా ఇబ్బంది పడుచున్నారు. కావున, డివిజన్ లోని అన్ని రోడ్లకు ప్యాచ్ వర్కులు చేయించవలసినదిగా కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

**<u>శ్రీ తాటిపర్తి కొండారెడ్డి, 22వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:</u>**

46/340- 22వ డివిజన్ లోని స్వర్గపురి ఎలక్ట్రికల్ విభాగంలో వాటర్ పైపు లైను పురాతనముగా వేయటం జరిగినది. ఆ స్థానములో కొత్త పైపు లైన్లు మరియు నూతన వాటర్ పంపులు వేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

47/341- 22వ డివిజన్ లోని కోతమిషన్ రోడ్డు C.C రోడ్డు పూర్తిగా దెబ్బతిని రోడ్డు అంతా అస్తవ్యస్తము అవడం వలన ప్రతిరోజు చిన్న చిన్న యాక్సిడెంట్లు అవుతున్నవి. వర్షం నీరు మొత్తం రోడ్డు మీద ఉంటున్నది. నూతన C.C రోడ్డు ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

48/342- 22వ డివిజన్ లోని పాత పోస్టాఫీసు రోడ్డు స్వచ్ఛ సర్వేక్షణ్ లో వుండి యున్నది. ఈ రోడ్డు డ్రైనేజీ వాడకం చాలా ఎక్కువగా ఉన్నది. నూతన డ్రైనేజీ పెద్ద లైన్లు వేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను..

49/343- 22వ డివిజన్ లోని అంబేద్కర్ పార్కు వద్ద నేషనల్ హై వే మీద కర్మల భవనములో ఉన్న కొంచెం ఖాళీ ప్రదేశంలో షెడ్డు ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

50/344- 22వ డివిజన్ లోని స్వర్గపురి కట్టెలు విభాగంలో 12 ప్లాట్ ఫారమ్స్ పగిలి పోయినవి. వాటిని నూతనముగా నిర్మించవలెను. మరియు కట్టెలు విభాగములో ప్లాట్ ఫారమ్స్ పైన ఉన్న రేకుల షెడ్డు పూర్తిగా శిధిలావస్థకు చేరినది. నూతన రేకులు ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**<u>శ్రీమతి యర్రగొర్ల తిరుపతమ్మ, 64వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:</u>**

51/345- 64వ డివిజన్ పాత కుందావరి కండ్రిక నందు పాల కేంద్రం సెంటర్ నందు ప్రయాణీకుల సౌకర్యార్ధం గాను స్త్రీలు మరియు పిల్లలు, విద్యార్ధులు వర్షము వచ్చినపుడు నిలుచుటకు షెల్టర్ లేకపోవుట చేత బస్ షెల్టర్ ను నిర్మించవలసినదిగా కోరుచూ ప్రతిపాదించుచున్నాను.

52/346- 64వ డివిజన్ నందు పాత కుందావారి కండ్రిక పాల కేంద్రం సెంటర్ కు ఇప్పటివరకు ఎటువంటి నామకరణము చేయబడలేదు. కావున మన ప్రియతమ నేత రెండుసార్లు శాసన సభ్యులుగా గెలిచి స్థానిక ప్రజలకు కావలసిన ప్రతి అవసరాలకు గవర్నమెంట్ వారి వద్ద నుండి నిధులు తీసుకొచ్చిన ఘనత మన శాసన సభ్యులు శ్రీ మల్లాది విష్ణువర్ధన్ గారిది. కావున వారి తండ్రి జ్ఞాపకార్ధముగా వారి తండ్రి గారైన మల్లాది వెంకట సుబ్బారావు గారి సెంటర్ గా నామకరణంగా చేయవలసినదిగా కోరుచూ ప్రతిపాదించడమైనది.

**<u>శ్రీ వెంకట సత్యనారాయణ, 18వ వార్డు మెంబరు & YSRCP ఫ్లోర్ లీడర్ గారి ప్రతిపాదనలు:</u>**

53/347- విజయవాడ నగరపాలక సంస్థ శ్రీ కనకదుర్గ గెజిటెడ్ ఆఫీసర్స్ కాలనీ నందు పార్కు నందు పద్మభూషణ్ సూపర్ స్టార్ కృష్ణ గారు (మాజీ M.P) మరియు తెలుగు చలన చిత్ర పరిశ్రమకు అందించిన మరువలేని సేవలకు గుర్తుగా ఘట్టమనేని కృష్ణ గారి విగ్రహమును పార్కు నందు కమిటీ వారి స్వంత నిధులతో నిర్మించుటకు అనుమతి ఇవ్వవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

54/348- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని కరెన్సీ నగర్ ప్రాంతములో H.T లైను రోడ్డుగా పిలువబడుతున్నటువంటి సదరు రోడ్డునకు (N.A.C) నల్లూరి ఆజమ్మ చక్రధర రావు రోడ్డుగా నామకరణ చేయవలసినదిగా కోరుచూ ప్రతిపాదించుచున్నాను.

సదరు రోడ్డు 59A-21/3-1B పంట కాలువ రోడ్డు నుండి డోర్ నెం.48-11-10/5A కరెన్సీ నగర్ రోడ్డు మరియు డోర్ నెం.54-1-7/36B & 54-1-7/36C మధ్య గల రోడ్డు.

55/349- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని గుణదల ప్రభుత్వ దంత వైద్యశాల ఎదురుగా గల సెయింట్ జాన్స్ ఎడ్యుకేషనల్ సొసైటీ వారి స్కూల్ యొక్క పరిధిలో గల 782.22 చ.గజాలు R.S.No.404/2A స్థలము విజయవాడ నగరపాలక సంస్థ వారి పార్కుగా ఉన్నది. ఈ స్థలము స్కూల్ విద్యార్ధుల ఉపయోగం నిమిత్తం ఆట స్థలముగా స్కూల్ వారికి ఇచ్చిన యెడల ఆ స్థలమునకు బదులుగా గుణదల-1, besides 100 అడుగుల రోడ్డు నుండి పాయకాపురం వెళ్ళు రోడ్డులో, విజయవాడ నగరపాలక సంస్థ వారి పరిధిలో గల R.S.No.54/1B, 1242.3 చ.గజాల స్థలమును స్కూల్ వారు విజయవాడ నగరపాలక సంస్థ వారికి ఇచ్చుటకు అనుమతి ఇవ్వవలసినదిగా కోరుచూ ప్రతిపాదించడమైనది.

56/350- "ఉక్కు కాకాని" అని పిలుచుకునే మన "కాకాని వెంకట రత్నం" విగ్రహం బెంజి సర్కిల్ ప్రాంతములో వుండేది.

బందరు రోడ్డు వెడల్పు చేయునపుడు సదరు విగ్రహమును తొలగించినారు. ఈ అంశమునకు సంబంధించి "కాకాని ఆశయ సాధన సమితి" వారు గౌ. దేవినేని అవినాష్ గారి దృష్టికి తీసుకుని వచ్చి విగ్రహం నిర్మాణమునకు అనుమతులు ఇప్పించ కోరినారు.

రోడ్డు నిర్మాణము పనులు పూర్తి అయి చాలాకాలం అవుతున్నది. వెంటనే తొలగించిన ప్రాంతములో విగ్రహ నిర్మాణం చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**<u>శ్రీ బోయి సత్యబాబు, 50వ వార్డు మెంబరు & CPM ఫ్లోర్ లీడర్ గారి ప్రతిపాదనలు:</u>**

57/351- విజయవాడ నగరపాలక సంస్థ 2023-2024 కౌన్సిల్ బడ్జెట్ ఆమోదం పొందిన కార్పొరేటర్ డివిజన్ బడ్జెట్ లో కార్పొరేటర్ సూచించిన డివిజన్ అభివృద్ధి పనులు వెంటనే పూర్తి చేయుటకు తగు చర్యలు చేపట్టవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

58/352- విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలో ఉన్న షుమారు 10 డివిజన్ల నివాస పేద ప్రజలకు వైద్య ఆరోగ్య సేవలు అందించుచున్న షేక్ రాజా సాహెబ్ నగరపాలక సంస్థ హాస్పటల్ ను 100 పడకలు కల్గిన మినీ జనరల్ హాస్పటల్ గా అభివృద్ధిపరచుటకు తగు చర్యలు చేపట్టాలని మరియు ఎక్స్-రే, స్కానింగ్ మిషన్ వంటి మౌళిక వైద్య సేవలు కల్పించుటకు అవసరమైన ఆధునిక పరికరాలు ఏర్పాటు చేయుటకు తగిన చర్యలు చేపట్టవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

59/353- విజయవాడ నగరపాలక సంస్థ పరిధికి అతి చేరువలో ఉన్న దేవాదయ భూములు, వక్ఫ్ బోర్డు స్థలాలు, డిస్నీ ల్యాండ్ భూములు నగరంలోని ఇల్లు లేని అర్హులైన పేద లబ్దిదారులకి ఇళ్ళు, నివాస స్థలాలుగా కేటాయించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ నిధులతో AP హౌసింగ్ సంస్థ ద్వారా శాశ్వత నివాస గృహాలు నిర్మించి కేటాయించుటకు తగు చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

60/354- విజయవాడ నగరపాలక సంస్థ & AP టిడ్కో సంస్థ ద్వారా నిర్మించిన నివాస గృహాల నిర్మాణాలు పూర్తి అయిన ఇల్లు బ్లాక్ ల వరకు మౌళిక సదుపాయాలు పూర్తి చేసి అర్హులైన గుర్తించిన లబ్దిదారులకు వెంటనే కేటాయించుటకు తగు చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

61/355- విజయవాడ నగరంలో వివిధ ప్రాంతాలలో నిర్మాణాలు ప్రారంభించి నిర్మాణ పనులు పూర్తిగా గావించకపోవడం వలన ఆగిన వివిధ నివాస గృహాలకు (JnNURM హౌసింగ్ పథకం) ద్వారా వెంటనే పూర్తి నిర్మాణాలు చేపట్టి మౌళిక సదుపాయాలు కల్పించి నగరంలో ఇల్లు లేని అర్హులైన లబ్దిదారులకు వెంటనే కేటాయించుటకు తగు చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

62/356- విజయవాడ నగరం లోని పలు డివిజన్ ల యందు అత్యవసరంగా చేపట్టాల్సిన అభివృద్ధి పనులు సత్వరమే పూర్తి చేయుటకు హైదరాబాద్ మునిసిపల్ కార్పోరేషన్ చట్టం సెక్షన్ 98 ననుసరించి 11 ప్రత్యేక కమిటీలను కౌన్సిల్ తీర్మానం నెం.10, తేది.27-04-2023న ఏకగ్రీవంగా ఆమోదిస్తూ తీర్మానించడమైనది.

సదరు పై తెలిపిన కౌన్సిల్ తీర్మానం కార్యరూపం దాల్చుటకు ప్రతి ప్రత్యేక కమిటీ కి చైర్మన్ ను, డిప్యూటీ చైర్మన్ ను, మరియు కమిటీ సభ్యులను ఎంపిక చేయవలసియున్నది. గడచిన 6 నెలల కాలంలో ప్రత్యేక కమిటీ సభ్యులను చైర్మన్ ను, డిప్యూటీ చైర్మన్ ను ఎంపిక చేయకపోవడం హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ చట్టం సెక్షన్ 98(4) ప్రొవిజన్ అమలు జరగకపోవడం వలన నగరంలోని డివిజన్ ల యందు అత్యవసరంగా చేపట్టాల్సిన అభివృద్ధి పనులు జరగడం లేదు. డివిజన్ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనవలసి వస్తుంది.

కావున, పై తెల్పిన కార్పొరేషన్ చట్టం సెక్షన్ 98(4) నిబంధనలు, కౌన్సిల్ తీర్మానం నెం.10, తేది.27-4-2023 ను తక్షణమే అమలు జరిపి 11 ప్రత్యేక కమిటీలు కార్యరూపం లోనికి వచ్చు విధంగా తగు చర్యలు చేపట్టాలని కౌన్సిల్ వారిని కోరుతూ ప్రతిపాదించడమైనది.

**శ్రీ చన్నగిరి రామమోహనరావు, 32వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

63/357- అయోధ్యానగర్ C.K.Reddy రోడ్డు నుంచి R.R.పేటకు వెళ్ళే రోడ్డును వెడల్పు పెంచి కొత్త రోడ్డు వేయవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

64/358- శాంతినగర్ "0" లైను నందు రోడ్డు పల్లమై వర్షం వచ్చినపుడు నీరు నిలిచిపోయి డ్రైనేజీ పొంగి చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఈ రోడ్డును ఎత్తు పెంచి కొత్త రోడ్డు వేయవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

65/359- అయోధ్యానగర్ నుంచి ముత్యాలంపాడును కలుపుతూ నిర్మించ తలపెట్టిన వంతెన మంజూరు అయినదని, టెండరు పూర్తయినదని నేను అడిగిన ప్రశ్నకు సమాధానంగా రెండు సంవత్సరాల క్రితం చెప్పివున్నారు. ఇంతవరకు పనులు ప్రారంభం కాలేదు. నగరపాలక సంస్థ వారు చొరవ తీసుకుని త్వరగా పనిని ప్రారంభించవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

66/360- అల్లూరి సీతారామరాజు పార్కు ఎదురుగా గల లోటస్ Entrance వద్ద వర్షం వచ్చినపుడు నీరు నిలిచిపోతోంది. ఈ దారికి రెండు వైపులా కాలువలు వున్నా వాటికి అనుసంధానం లేక నీరు ఆగిపోవుచున్నది. ఈ రెండు కాలువలను కలుపుతూ కల్వర్టు నిర్మించవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

67/361- అయోధ్యానగర్ నుంచి రాజరాజేశ్వరీ పేటకు వెళ్ళే బుడమేరు కట్ట రోడ్డు ప్రక్కన నివసించే ప్రజలకు త్రాగు నీరు పైపు లైను లేక చాలా అవస్థలు పడుతున్నారు. డొంక రోడ్డులో వున్న పైపు లైను ద్వారా ఎవరికి వారు విడివిడి గా సైడు కాలువలో నుండి త్రాగు నీటి కుళాయి కనెక్షన్ తీసుకుని వాడుకుంటున్నారు. ఈ పైపులు కాలువలో ఉండుట వలన కాలువలో చెత్త తీయుటకు ఇబ్బందిగా మారి పైపులు పగిలిపోయి మురికినీరు పైపులలో కలుస్తున్నది. కనుక డొంక రోడ్డు నుంచి ఈ ప్రాంత ప్రజలకు Main Pipe LIne పొడిగించవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

68/362- అయోధ్యానగర్ పలగాని ప్రభాకర్ వీధిలో మారుతి టవర్స్ వరకు Water Pipe Line వచ్చి ఆగిపోయినది. అక్కడ నుంచి మారుతి టవర్స్ కు మరియు మిగిలిన ఇళ్ళకు ఈ పైపు లైను నుంచి సప్లై తీసుకోవడం వలన నీరు సరిగా అందక చాలా ఇబ్బంది పడుతున్నారు. ఇక్కడ నుంచి షుమారు 20 మీటర్ల మేర పైపు లైను పొడిగించవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

**శ్రీమతి అంబడిపూడి నిర్మలకుమారి, 2వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

69/363- మాచవరం వాణీ హై స్కూల్ ప్రక్క సందు శిధిలమైపోయింది. కావున U.G.D రిపేర్ చేసి drain సౌకర్యంతో మెట్ల మార్గం నిర్మించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

70/364- కుమ్మరి బజార్ Union Bank ప్రక్క సందు నుండి గంగానమ్మ గుడి మెయిన్ రోడ్డు మరియు దొరబాబు గారి ఇంటి రోడ్డులకు U.G.D రిపేర్ చేసి drain సౌకర్యంతో రోడ్డు నిర్మించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ బోయి సత్యబాబు, 50వ వార్డు మెంబరు & CPM ఫ్లోర్ లీడర్ గారి ప్రతిపాదన:**

71/365- విజయవాడ నగరంలో YSR బీమా పధకం మంజూరు కొరకు దరఖాస్తు చేసుకున్న అర్హులైన లబ్దిదారుల క్లైములన్నింటినీ వెంటనే చెల్లించుటకు రాష్ట్ర ప్రభుత్వం తగు చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

**శ్రీ ఉమ్మడి వెంకటేశ్వర రావు (చంటి), 52వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

72/366- విజయవాడ నగరంలో వన్ టౌన్ మరియు సర్కిల్-III పరిధిలో వున్న ఏరియాలో కొండ ప్రాంతాలు ఎక్కువగా వున్నాయి. ఆ కొండ ప్రాంతాలపై వర్కులు చేయించుటకు గాను విజయవాడ పరిధిలోని ఏ కాంట్రాక్టరు ముందుకు రావడంలేదు. ఎందుకనగా పైకి మోసే మోతకు కూలీలు ఏవైతే వున్నాయో అవి మెటీరియల్ కొనుగోలు కంటే ఎక్కువగా వున్నాయి. కావున కార్పోరేషన్ వారు ఇప్పటి కూలీల ప్రకారం రేటు పెంచుతూ కాంట్రాక్ట్ వారికి ఇప్పించవలసినదిగా కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

**సెక్రటరీ,**
**విజయవాడ నగరపాలక సంస్థ.**

టు:
అందరు వార్డు మెంబర్లకు,
కో-ఆప్టెడ్ మెంబర్లకు
మరియు ఎక్స్-అఫీషియో మెంబర్లకు,
గౌరవ మేయరు గారికి,
డిప్యూటీ మేయరు గార్లకు.

నకలు: అందరు సూపరింటెండెంట్లకు,
,, అందరు శాఖాధిపతులకు,
,, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ గారికి,
,, అదనపు కమీషనర్ (జనరల్) గారికి,
,, కమీషనరు గారి టేబులునకు,
,, నోటీసు బోర్డునకు.

**Council Supplementary Agenda – U/s.88(J) for the Council Meeting Dt.31-10-2023**

**విజయవాడ నగరపాలక సంస్థకు అనువర్తించబడిన 1955 హైదరాబాద్ మునిసిపల్ కార్పోరేషన్ చట్టములోని సెక్షన్-88 (జె) ననుసరించి సప్లిమెంటరీ ఎజెండాలోని అదనపు అంశములు**

***

**శ్రీ వియ్యపు అమర్ నాథ్, 6వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

73/367- 6వ డివిజన్ నందు గల బ్రహ్మానంద రెడ్డి నగర్ VMC కాంప్లెక్స్ నందు సచివాలయం 2వ అంతస్తు పైన ఖాళీగా ఉన్న ప్రదేశములో రేకుల షెడ్డులు నిర్మించి స్థానిక ప్రజల సౌకర్యార్ధం కమ్యూనిటీ హాలును నిర్మించవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

74/368- మెట్రో ఎదురుగా అప్పలనాయుడు వీధిలో 5వ లైనులో మెట్లు మరియు సైడ్ కాలువలు వేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

75/369- మారుతీనగర్ రామాలయం దగ్గర నాగళ్ల నరసయ్య గారి ఇంటి సందులో అండర్ గ్రౌండ్ డ్రైన్ మరియు C.C రోడ్డు వేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ జాస్తి సాంబశివ రావు, 4వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

76/370- విజయవాడ తూర్పు నియోజక వర్గంలో డివిజన్ నెం.4 మరియు 11వ డివిజన్ లో అభివృద్ధి పనుల నిమిత్తము విజయవాడ పార్లమెంటు సభ్యులు శ్రీ కేశినేని శ్రీనివాస్ (నాని) గారి నిధులు ఈ క్రింది వర్కులకు కేటాయించినారు.

1) 4th Division - Bharathi Nagar Road No.6 C.C Road - 10.30 Lakhs.
2) 4th Division - Srinivasanagar Bank Colony – Vemulapalli Parameswararao Road - 18.92 Lakhs.
3) 4th Division - Vivekananda Statue Road, NH Service Roads to Gurunanak Colony - 23.10 Lakhs.
4) 11th Division - Construction of Community Hall 1st Floor, Vivekananda Colony - 70.40 Lakhs.

టెండర్లు కూడా పిలిచినారు. ఇప్పటివరకు వర్కులు ప్రారంభించలేదు. త్వరితగతిన వర్కులు ప్రారంభించి ప్రజల అవసరములను తీర్చవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

77/371- శ్రీ గద్దె రామోహనరావు గారు విజయవాడ పార్లమెంటు సభ్యుల యొక్క నిధులతో 1999 – 2004 సం.ల యందు ఆనాటి 42వ డివిజన్ యందు (1) జయప్రకాష్ నగర్ (2) లయోలా గార్డెన్స్ (3) C.T.O కాలనీ (4) భారతీ నగర్ (5) శ్రీనివాస నగర్ కాలనీ ల యందు రీడింగ్ రూములు నిర్మించినారు. కానీ ఇపుడు ఆ రీడింగ్ రూములను సచివాలయములుగా వినియోగించుకొనుచున్నారు. సచివాలయములుగా వాడుకొను సందర్భములో కాలనీ వాసులకు పై అంతస్తు నిర్మించి ఇస్తాము, అది రీడింగ్ రూమ్ లుగా వాడుకోవచ్చు అని చెప్పారు. కానీ, ఇప్పటివరకు ఎక్కడా కూడా నిర్మాణము చేపట్టలేదు. కేంద్ర ప్రభుత్వం యొక్క నిధుల కేటాయింపు ఉద్దేశ్యం నెరవేరటం లేదు. కావున వెంటనే మొదటి అంతస్తు నిర్మాణమును చేపట్టవలసినదిగా

స్థానికులు కోరుచున్నారు. వారి కోరిక మరియు నగరపాలక సంస్థ అధికారులు చెప్పిన మేరకు వెంటనే మొదటి అంతస్తు నిర్మాణము చేపట్టవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

78/372- 4వ డివిజన్ వరలక్ష్మీ నగర్ కమ్యూనిటీ హాలు ప్రక్కన "రమేష్ హాస్పటల్ రోడ్డు" వైపు ఉన్నటువంటి స్థలమును ఈ మధ్యకాలంలో కొంతమంది వ్యక్తులు ఆక్రమించుటకు ప్రయత్నం చేయగా ఆ స్థలమును స్థానిక వ్యక్తులు, యువకులు వారిని అడ్డుకొని వెళ్లి కొట్టి, ఆ స్థలమును కాపాడుకొనుటకు వారి వద్ద ఉన్నటువంటి రేకులుతో స్థలము చుట్టూ ఫెన్సింగ్ వేసినారు. ఆ స్థలమును కాపాడుచూ నగరపాలక సంస్థచే ప్రహరీ గోడ నిర్మించవలసినదిగా ప్రతిపాదించుచూ, కమ్యూనిటీ హాలు నిర్మాణము కూడా త్వరితగతిన పూర్తి చేసి డిసెంబర్ 25 లోపు వినియోగం లోకి తీసుకురావలసినదిగా కోరుచూ ప్రతిపాదించుచున్నాను.

79/373- 4వ డివిజన్ Dairy కాలనీలో ఉన్నటువంటి లే-అవుట్ ఓపెన్ స్పేస్ స్థలము ఇటీవల కొంతమంది కబ్జా చేయుటకు నగరపాలక సంస్థ అధికారులు పర్మిషన్ ఇచ్చారు అని ఆక్రమించుకోవటానికి ప్రయత్నం చేసినారు. అధికారుల దృష్టికి తీసుకువచ్చి నగరపాలక సంస్థ అధికారులచే Board పెట్టించినాము. ఆ తదుపరి కొంతమంది వ్యక్తులు ఆ బోర్డును తొలగించినారు. సదరు స్థలమును సర్వే చేయించి స్థలం అన్యాక్రాంతం కాకుండా అక్కడి అవసరార్ధము Sanitary Office నిర్మించవలసినదిగా కోరుచూ ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి బెల్లం దుర్గ, డిప్యూటీ మేయరు గారి ప్రతిపాదన:**

80/374- ది.18-12-2022న జరిగిన కౌన్సిల్ తీర్మానము నెం.652 నందు రఘు రోడ్డులో ఎలక్ట్రికల్ సబ్-స్టేషన్ ప్రక్కన గల స్థలంలో హై స్కూల్ నిర్మాణ నిమిత్తము ప్రతిపాదన ఆమోదించడమైనది.

మా ప్రాంతములో విద్యార్ధులు హై స్కూల్ చదువులు నిమిత్తము 9వ, 14వ డివిజన్ లకు వెళ్ళుచున్నారు. షుమారు '2' కిలో మీటర్లు ప్రయాణించవలసి వస్తుంది.

సదరు హై స్కూల్ నిర్మాణం నిమిత్తము అంచనాలు తయారు చేసి "ఎడ్యుకేషన్ పీరియడ్" స్టార్ట్ అయ్యే కాలం నాటికి నిర్మాణం పూర్తి చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి మెరకనపల్లి మాధురి, 7వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

81/375- 7వ డివిజన్ శిఖామణి సెంటర్ నెహ్రూ నగర్ లో ఉడుముల రామారావు వీధిలో కొత్తగా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ మరియు సిమెంట్ రోడ్ (C.C Road) నిర్మించవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

82/376- 7వ డివిజన్ మొగల్రాజపురం, మధు గార్డెన్ సెంటర్ లో బుచ్చిబాబు గారి వీధిలో చాలా సంవత్సరముల క్రితం వేసిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ మరియు సిమెంట్ రోడ్డు కనుక ప్రజలు చాలా ఇబ్బంది పడుచున్నారు. కావున అధికారులు పరిశీలించి కొత్తగా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ మరియు సిమెంట్ రోడ్డు (C.C Road) నిర్మించవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

83/377- 7వ డివిజన్ బాడవపేటలో రోడ్డు హైట్ తక్కువగా ఉండటం వలన చిన్నపాటి వర్షానికి రోడ్డు మునిగిపోతుంది. కావున రోడ్డు హైట్ ని పెంచి కొత్తగా సిమెంట్ రోడ్ (C.C Road) నిర్మించవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

**శ్రీమతి యర్రగొర్ల తిరుపతమ్మ, 64వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

84/378- 64వ డివిజన్ నందు NSC బోసు నగర్ SC కాలనీ నందు VMC పార్కు కలదు. ఇక్కడ SC కాలనీ వారు ఎక్కువగా ఉండుట వలన వారి యొక్క అభ్యర్ధన మేరకు VMC పార్కుకు "బాబు జగజ్జీవన్ రామ్ పార్కు" గా నామకరణం చేయవలసినదిగా కోరుచూ ప్రతిపాదించడమైనది.

85/379- 64వ డివిజన్ నందు గల NSC బోసు నగర్ SC కాలనీ లో VMC పార్కు కలదు. పార్కు యొక్క ప్రహరీ గోడ పడిపోయి చాలాకాలం అయినది. ఇప్పటి వరకు ఇంజనీరింగ్ సిబ్బంది వచ్చి చూచి వెళ్ళినారు కానీ ఇంతవరకు పని మొదలు పెట్టలేదు. కావున వీలైనంత త్వరగా ప్రహరీగోడను పునః నిర్మాణము చేయవలసినదిగా కోరుచూ ప్రతిపాదించడమైనది.

**శ్రీ కలపాల అంబేద్కర్, 5వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

86/380- 5వ డివిజన్ నందు గల మంచినీటి వాటర్ ట్యాంక్ గల నీరు స్థానిక డివిజన్ ప్రజలకు సరిపోవడంలేదు గనుక క్రీస్తురాజపురం RCM చర్చి కొండపైన ప్రాంతంలో నూతనంగా వాటర్ ట్యాంక్ నిర్మించవలసినదిగా కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి ఆలంపూరు విజయలక్ష్మి, 62వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

87/381- 62వ డివిజన్ లో AVS Reddy రోడ్డు, గంగానమ్మ గుడి వెనుక గల వీధిలో నివాసము ఉంటున్నటువంటి డోర్ నెం.77-50/1-9 రమాదేవి ఇంటి నుండి 77-50/1-20 గురువర్మ ఇంటి వరకు ఆ వీధికి "కొల్లి డేవిడ్ రాజు వీధి" అని నామకరణం చేయుటకు ప్రతిపాదిస్తున్నాను.

88/382- 62వ డివిజన్ లో సుందరయ్య నగర్ నారాయణ హోటల్ ఎదురు సందులో నివాసముంటున్నటువంటి 77-36/1-1 వరలక్ష్మి ఇంటి నుండి 77-36/1-10A బోరా వరప్రసాద్ ఇంటి వరకు గల వీధికి "ప్రియదర్శిని వీధి" అని నామకరణం చేయుటకు ప్రతిపాదిస్తున్నాను.

89/383- 62వ డివిజన్ లో 268, 269 సచివాలయముల బిల్డింగ్ శిధిలావస్థకు చేరుకున్నందువలన నూతన భవనమును ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

**శ్రీ బోయి సత్యబాబు, 50వ వార్డు మెంబరు & CPM ఫ్లోర్ లీడర్ గారి ప్రతిపాదన:**

90/384- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన G.O.Ms.No.113, dt.21-10-2023 ప్రకారం D.A. (కరువు భత్యం) G.O. ను నగరపాలక సంస్థ కౌన్సిల్ ద్వారా రికార్డు చేసి నగరపాలక సంస్థలో పని చేయుచున్న ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక పెన్షనర్లకు సదరు G.O. ప్రకారం వేతనాలు సవరించి వెంటనే అమలు జరుపుటకు తగు చర్యలు చేపట్టవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.
(Note: ఈ ప్రతిపాదన లెటరుతో పాటు పై G.O. కాపీని కూడా జతపరచడమైనది.)

**శ్రీ భీమిరెడ్డి శివ వెంకట జానారెడ్డి, 30వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

91/385- 30వ డివిజన్ లోని రామకృష్ణాపురం ఫ్లై-ఓవర్ క్రింద భాగాన అనగా RMP రూరల్ ప్రాక్టీస్ అసోసియేషన్ ఆఫీసు ముందు భాగాన (పేర్లల్ గా ఉన్న అండర్ పాస్ కి రైట్ సైడ్ ఉన్న ప్రాంతం) ఉన్నటువంటి ప్రాంతాన్ని కచ్చా రోడ్డు నిర్మాణం చేయవలసినదిగా స్థానిక ప్రజలు కోరుతున్నారు. కావున రోడ్డు నిర్మాణం చేయవలసినదిగా కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

92/386- 30వ డివిజన్ రామకృష్ణాపురం దేవినగర్ లో గతంలో కట్టిన L&T డ్రెన్స్ అన్నీ కూడా సిల్ కరెక్ట్ గా లేకపోవడం వల్ల నీరు పారుదల లేక దోమలు వృద్ధి చెందుటకు ఉపయోగపడుతున్నది. కావున వాటిని సిల్ లెవెల్ మెరక చేసి ప్రజలకు ఇబ్బంది లేకుండా చేయవలసినదిగా కోరుచున్నాను. దీని మీద తక్షణం కార్పొరేషన్ కౌన్సిల్ వారు తగు నిర్ణయం చేయవలసినదిగా కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి యర్రగొర్ల తిరుపతమ్మ, 64వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

93/387- 64వ డివిజన్ పాత కుందా వారి కండ్రిక ఏరియాలో పూర్వం నుండి ఉన్న మండల కాటమరాజు ఇంటి ఆవరణలో గల పవర్ బోర్ పూర్తిగా పాడైపోయినది. మరియు కుందావారి కండ్రిక గ్రామాలకు కృష్ణా నీరు ఉదయం ఒక్క పూట మాత్రమే సప్లై ఇవ్వడం జరుగుచున్నది. కావున రోజు వారీ వాడకపు నీటికి గ్రామ ప్రజలు ఇబ్బంది పడుచున్నారు. కావున పాడైపోయిన పవర్ బోర్ స్థానంలో నూతన పవర్ బోర్ ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి అవుతు శ్రీశైలజ, డిప్యూటీ మేయరు గారి ప్రతిపాదనలు:**

94/388- 58వ డివిజన్ లోని "స్మైల్ హాస్పటల్" నుండి కొత్త డాబా కొట్లు వరకు అనగా Dr.No.43-107-12 to 43-126-25 గల వీధికి స్థానికుల కోరిక మేరకు కీ.శే. "యాళ్ళ నభి" గారి పేరు పెట్టవలసినదిగా కోరుచున్నాను.

కీ.శే. యాళ్ళ నభి గారు స్వాతంత్ర్య సమరయోధుడు కావున స్థానికుల కోరిక మేరకు సదరు వీధికి కీ.శే. "యాళ్ళ నభి" గారి పేరు పెట్టవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

95/389- - 58వ డివిజన్ లోని భారతమాత వీధికి మొదటి ఎడమ వైపు సందుకు "చప్పిడి వెంకటేశ్వర రావు" గారి వీధిగా నామకరణం చేయవలసినదిగా స్థానికులు ఒక విజ్ఞాపన పత్రం ఇచ్చియున్నారు.

చప్పిడి వెంకటేశ్వర రావు గారు 20 సం.ల నుండి ఆ ప్రాంతములో అందరికీ సుపరిచితుడుగా, మంచి వ్యక్తిగా గుర్తింపు కలిగి వున్నారు.

కావున సదరు వీధికి "చప్పిడి వెంకటేశ్వర రావు" పేరును పెట్టవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

96/390- ఇందిరా నాయక్ నగర్ '4'వ లైన్ Dr.No.43-106/1-14 గల వీధికి స్థానికుల కోరిక మేరకు "శ్రీ హనుమాన్ వీధి" గా నామకరణం చేయవలసినదిగా కోరియున్నారు.

కావున ఆ వీధికి "శ్రీ హనుమాన్ వీధి" గా నామకరణం చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ అబ్దుల్ అకీబ్ అర్షద్, 54వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

97/391- 54వ డివిజన్ లోని పంజా సెంటర్ సమీపంలో వీధినకు అనగా Dr.No.8-5-1 నుండి 8-5-81 వరకు ఉన్నటువంటి వీధినకు "అబ్దుల్ రెహమాన్ వీధి" గా నామకరణం చేయవలసినదిగా కోరుచున్నాను. మా తాత గారు అయినటువంటి జనాబ్ అబ్దుల్ రెహమాన్ సాహెబ్ గారు భారత జాతీయ కాంగ్రెస్ సీనియర్ రాజకీయ నాయకుడు మరియు 11వ డివిజన్ మాజీ కౌన్సిలర్ గా ప్రజల సంక్షేమం కోసం అతని నిస్వార్థ సేవలందించారు. కావున Dr.No.8-5-1 నుండి 8-5-81 వరకు ఉన్నటువంటి వీధినకు "అబ్దుల్ రెహమాన్ వీధి" గా నామకరణం చేయవలసినదిగా కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

98/392- 54వ డివిజన్ లోని వించిపేట, ఆరు పంపుల బావి సమీపంలో ఉన్నటువంటి ఖాళీ ప్రాంతంలో (200 చదరపు అడుగుల విస్తీర్ణం) G+2 భవనాన్ని నిర్మించవలసినదిగా కోరుతూ ఈ భవనంలో ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ కేంద్రం మరియు అంగన్ వాడీ కేంద్రం మరియు సచివాలయం ఏర్పాటు చేసి ఈ భవనాన్ని "ప్రభుత్వ సేవల కార్యాలయం" భవనంగా మార్చడానికి చర్యలు తీసుకోవలసినదిగా కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

**<u>శ్రీ యలకల చలపతిరావు, 56వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:</u>**

99/393- నగరపాలక సంస్థ పరిధిలో గల 56వ డివిజన్ నందు "డా.బాబా సాహెబ్ భీమ్ రావ్ అంబేద్కర్, డా. Y.S. రాజశేఖర రెడ్డి SC, ST చేతి వృత్తుల సంక్షేమ సంఘం" వారు పాత రాజరాజేశ్వరీ పేట నందు సెంటర్ లో బస్ స్టాప్ వెనుక వున్న ఎర్రకట్ట మెట్లు ప్రక్కన ఉన్న స్థలము నందు మన మాజీ ముఖ్యమంత్రి వర్యులు "శ్రీ డా. Y.S. రాజశేఖర రెడ్డి" గారి విగ్రహమును ఏర్పాటు చేయుటకు గాను వినతి పత్రమును నాకు ఇచ్చి వున్నారు. సదరు కాపీని ఈ ప్రతిపాదనకు జతపరచుచున్నాను. కావున, డా. Y.S. రాజశేఖర రెడ్డి గారి విగ్రహమును వారి సొంత నిధులతో ఏర్పాటు చేసుకొనుటకు అనుమతి ఇవ్వవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**<u>శ్రీమతి యర్రగొర్ల తిరుపతమ్మ, 64వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:</u>**

100/394- 64వ డివిజన్ లో కేర్ & షేర్ స్కూల్ ప్రక్కన మరియు మురుగునీటి పారుదల కోనేరు దగ్గర VMC ఖాళీ స్థలము గలదు. ఆ స్థలము నందు ముళ్ళపొదలు పెరగడంతో పాటు కొంతమంది చెత్తా చెదారం వేయడం వల్ల ఆ ప్రాంతమంతా అపరిశుభ్రంగా ఉంటుంది. కావున కండ్రిక కాలనీ నివాసితులైన షుమారు 60 మంది లారీ డ్రైవర్లు పైన తెలుపబడిన ఖాళీ స్థలము నందు తాత్కాలికముగా ఆఫీసు ఏర్పాటు కొరకు నా దృష్టికి తేచ్చియున్నారు. కావున సంబంధిత VMC అధికారులను నేను కోరేదేమనగా నిరుపయోగముగా ఉన్న ఆ ఖాళీ స్థలాన్ని పరిశీలించడంతో పాటు 42 గజాల ఇళ్ళ స్థలాల్లో నివాసముంటూ రెక్కాడితే గాని డొక్కాడని లారీ డ్రైవర్ల అభిప్రాయాన్ని మన్నించి వారి చేతే ఆ స్థలాన్ని శుభ్రపరచి వారి చేతే మొక్కలు పెంచే విధంగా మాట్లాడి వారు తాత్కాలికముగా ఆఫీసు ఏర్పాటు చేసుకునేందుకు అవకాశం కల్పించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**<u>శ్రీమతి గంగ గోదావరి, 47వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:</u>**

101/395- 47వ డివిజన్ లోని చిట్టినగర్ నందు చిట్టి గారి పార్కు ఎదురుగా ఉన్నటువంటి ఖాళీ స్థలంలో 1) గౌ. డా. Y.S. రాజశేఖర రెడ్డి గారి 2) గౌ. డా. B.R. అంబేద్కర్ గారి 3) ఏకలవ్యులు గారి మూడు విగ్రహాలు ఏర్పాటు చేయుటకు కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

**<u>శ్రీ బాపటి కోటిరెడ్డి, 43వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:</u>**

102/396- 43వ డివిజన్ పరిధిలో గల హౌసింగ్ బోర్డు కాలనీ HIG, SBI ATM వెనుక వీధిలో రోడ్డు పల్లముగా ఉండుట వలన వర్షానికి వర్షపు నీరు మోకాళ్ళ లోతు నీరు ఉండటం వలన మరియు డ్రైనేజీ సదుపాయాలు లేనందున నీళ్ళు వెళ్ళే మార్గము లేకపోవడం వలన వర్షపు నీరు అక్కడ నిలవ ఉంటుంది. దీనివలన రిటైర్డ్ ఎంప్లాయీస్, అక్కడ ఉన్న చిన్న పిల్లలు చాలా ఇబ్బందులకు గురి అవుచున్నారు. కావున వెంటనే తగు చర్యలు తీసుకొనవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

103/397- 43వ డివిజన్ పరిధిలో గల ప్రజాశక్తి నగర్ నందు వాటర్ లైన్, డ్రైన్స్ మరియు రోడ్డులు కనీస సదుపాయములు మరియు వసతులు లేక ఇబ్బందులు పడుచున్నారు. కావున, ప్రజలు బాధలను గమనించి వెంటనే కనీస సదుపాయాలు కల్పించి ప్రజల ఇబ్బందులను తీర్చగలరని కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

104/398- 43వ డివిజన్ పరిధిలో గల హౌసింగ్ బోర్డు కాలనీ బైపాస్ రోడ్డు ప్రక్కన ఉన్నటువంటి అమృతా పార్కులో జిమ్ పరికరాలు పాడైపోయినందున మరల కొత్త వస్తువులు ఏర్పాటు చేయవలసినదిగా కోరుచున్నాను మరియు ఆ పార్కు మెయిన్టెనెన్స్ సరిగా లేకపోవడం వలన స్థానిక ప్రజలు ఇబ్బందులకు గురి అవుచున్నారు. పార్కు గేట్లకు తాళాలు వేయడం వలన పార్కు నిరుపయోగముగా ఉంటుంది. కావున, వెంటనే తాళాలు తీసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

105/399- 43వ డివిజన్ పరిధిలో గల ఊర్మిళా సుబ్బారావు నగర్ నందు అమృతా వాటర్ లైన్ కోసం రోడ్లు అన్నీ పగలగొట్టడం జరిగినది. దానివలన పిల్లలు ముసలివారు చాలా ఇబ్బందులకు గురిఅవుచున్నారు. వర్షం వచ్చినపుడు రోడ్లు అన్నీ జలమవుచున్నవి. కావున, పై సమస్యను వెంటనే పరిష్కరించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

106/400- 43వ డివిజన్ ఊర్మిళా నగర్ చర్చి సెంటర్ ఏరియా వద్ద స్పీడ్ బ్రేకర్స్ మరియు సిగ్నల్స్ లేనందున ఈ మధ్య కాలంలో లారీ ఆక్సిడెంట్ అయ్యి ఒకరు చనిపోవడం జరిగినది. ఈ సమస్యను దృష్టిలో వుంచుకొని చర్చి సెంటర్ వద్ద సిగ్నల్స్ మరియు స్పీడ్ బ్రేకర్స్ వేయుటకు కౌన్సిల్ వారికి ప్రతిపాదించుచున్నాను.

107/401- 43వ డివిజన్ పరిధిలో గల బొమ్మారెడ్డి సీతారెడ్డి కాలనీ, వివేకానంద కాలనీ, ఊర్మిళా నగర్ వాటర్ ట్యాంక్ ఏరియా వద్ద పందులు మరియు కోతులు ఎక్కువగా ఉన్నందున స్థానిక ప్రజలు చాలా భయభ్రాంతులకు గురి అవుచున్నారు మరియు పందులు మనుషుల మీదకు వచ్చుచున్నవి. ఈ విషయము పై VAS గారికి పలుమార్లు కంప్లైంట్ ఇవ్వడం జరిగినది కానీ ఎటువంటి స్పందన రాలేనందున ఈ విషయమును కౌన్సిల్ వారి ముందుంచడమైనది.

**<u>శ్రీ మల్లాది విష్ణువర్ధన్, విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ శాసన సభ్యులు గారి ప్రతిపాదనలు:</u>**

108/402- సీతారాంపురం జంక్షన్ పరిధిలో శ్రీ సత్య సాయి సేవా సమితి వారి ఆధ్వర్యంలో మానవ సేవే మాధవ సేవగా ఆచరణలో చూపిస్తూ నిరంతరముగా నిస్వార్ధ ఆదర్శ సేవలను కుల, మత, వర్గ, వర్ణ తారతమ్యము లేకుండా గత 50 సంవత్సరాలుగా అనేక ఆధ్యాత్మిక, విద్య, వైద్య సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నరు కావున విజయవాడ లోని సీతారాంపురం సెంటర్ కు “భగవాన్ శ్రీ సత్య సాయి సర్కిల్” గా నామకరణం చేయవలసినదిగా కోరియున్నారు.

కనుక, సదరు సీతారాంపురం లో వున్న సెంటర్ కు “భగవాన్ శ్రీ సత్య సాయి సర్కిల్” గా నామకరణం చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

109/403- నందమూరి నగర్ లోని ఆకుల బాపనయ్య వీధికి కుడి వైపు క్రాస్ రోడ్డు, భరతమాత మందిరం రోడ్డుకు స్థానిక ప్రజల కోరిక మేరకు “బృందావన్ వీధి” గా నామకరణం చేయవలసినదిగా కోరియున్నారు.

కనుక, సదరు భరతమాత మందిరం రోడ్డుకు "బృందావన్ వీధి" గా నామకరణం చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

110/404- "గడప గడపకు మన ప్రభుత్వము" కార్యక్రమములో భాగముగా, 57 వ డివిజను, న్యూ రాజరాజేశ్వరి పేట నందలి ప్రజలు తాము గత 20 సంవత్సరములుగా సదరు ప్రాంతములో నివసిస్తున్నామనియూ, ప్రస్తుతము ఆ ప్రాంతములో వున్న మంచి నీటి సరఫరా వ్యవస్థ, UGD చాంబరు / UGD డ్రైన్లు, ఓవర్ హెడ్ టాంకులు శిథిలావస్థకు చేరుకున్నవనియూ, దరిమిలా డ్రైన్లు పొంగి పొర్లటం వలన అపరిశుభ్ర వాతావరణం నెలకొని ఆ ప్రాంతములో డెంగ్యూ మరియు ఇతర అంటు వ్యాధులు ప్రబలుచున్నవనియూ, కావున వాటి స్థానములో నూతన త్రాగు నీటి పైప్ లైన్లు, UGD డ్రైన్లు మరియు UGD చాంబరు ఏర్పాటు చేయవలసినదిగా కోరియున్నందున, సదరు న్యూ రాజ రాజేశ్వరి పేట నందు నూతన త్రాగు నీటి పైప్ లైన్లు, UGD డ్రైన్లు మరియు UGD చాంబరు ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

## <u>ది.31-10-2023 మంగళవారం ఉదయం గం.10.30 ని.లకు జరుగు సాధారణ సర్వ సభ్య సమావేశములో కమీషనరు గారిచే ప్రవేశపెట్టబడిన అదనపు అంశములు</u>

***

111/405- విజయవాడ నగరం వ్యాపార కేంద్రంగా, మిలియన్‌కు పైగా జనాభా కలిగిన నగరంగా అభివృద్ధి చెంది అనేక అభివృద్ధి చెందిన పట్టణ స్థానిక సంస్థలతో పాటు విజయవాడ నీటి సరఫరాలో ముఖ్యమైనదిగా గుర్తించబడింది. ప్రస్తుతం 250 MLD సామర్థ్యము ఉన్న విజయవాడ నీటిసరఫరా JnNURM, VMC, అమృత్ 1.0 మరియు ఇతర ప్రభుత్వ నిధుల ద్వారా పథకాలను అమలుచేసి నగరలోని ప్రజలకు K.L. Rao హెడ్ వాటర్ వర్క్స్ ద్వారా మంచి నీటి సరఫరా జరుగుచున్నది. ఇంకను పెరుగుచున్న జనాభా కనుగుణంగా, అభివృద్ధి ప్రాంతాల కోసం క్రొత్త పైపు లైన్లు ఏర్పాటు చేయుట, బ్యాలెన్స్ గ్యాప్‌లు, పాత AC పైపు లైన్లుమార్చుట మొదలగు అదనపు ప్రతిపాదనలతో సురక్షిత నీటిని అందించుటకు 2040 సంll జనాభా పెరుగుదల కనుగుణంగా మరియు భవిష్యత్తులో అభివృద్ధి చెందుతున్న ప్రాంతాల కోసం కొత్త పైప్ లైన్‌ల కోసం మరికొన్ని ప్రతిపాదనలు చేయవలసి ఉన్నది.

దీనికి సంబంధించి, అక్టోబర్ 2021న భారత ప్రభుత్వం అటల్ మిషన్ ఆఫ్ రిజువెనేషన్ అండ్ అర్బన్ ట్రాన్స్‌ఫర్మేషన్ (అమృత్ 2.0) ను ప్రారంభించి నగరాలను "వాటర్ సెక్యూర్" గా మార్చే లక్ష్యంతో గృహాలకు ఫంక్షనల్ వాటర్ ట్యాప్ కనెక్షన్‌లను అందించడం మరియు సార్వత్రిక గృహ కవరేజీని అందించడం,మురుగునీటి పారుదల మరియు నీటి వనరులు మరియు పచ్చని ప్రదేశాలు & పార్కుల పునరుజ్జీవనం ఇతర భాగాలతో సహా రూ.5366.21 కోట్లతో 313 ప్రాజెక్టులకు ప్రతిపాదనలు అపెక్స్ కమిటీ క్రింద మంజూరు చేయబడింది.

అధిక ప్రాధాన్యత కలిగిన పట్టణ సేవలను మెరుగుపరచడంలో మరియు పట్టణ సేవలను అభివృద్ధి చేయడానికి మరియు నిర్వహించే సామర్థ్యాన్ని పెంపొందించడంలో సహాయపడటం ఈ ప్రాజెక్ట్ లక్ష్యం. ఈ ప్రాజెక్ట్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫైనాన్సింగ్‌తో పాటు వి.ఎం.సి యొక్క ఆర్థిక, సాంకేతిక మరియు నిర్వహణ సామర్థ్యాలలో మెరుగుదలకు తోడ్పడుతుంది.

దీనికి సంబంధించి, ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం MA&UD (UBS) విభాగం యొక్క G.O.Ms. No.68, Dt.19.05.2023 (అనుబంధం-1, S.No.82) ద్వారా విజయవాడ నగరంలోని అన్‌కవర్డ్

ప్రాంతాలలో హెచ్ఎస్సిలతో పాటు నీటి సరఫరా అందించడం కోసం రూ.20726.00 లక్షల మొత్తాన్ని (AMRUT 2.O & 15th FC) CAPEX (Capital Cost) గాను మరియు రూ.2074.00 లక్షలు (VMC) OPEX (Operation & Maintenance) గాను మొత్తం ప్రాజెక్ట్ వ్యయం రూ.22800.00 లక్షలకు మంజూరు చేయబడినది. ఈ విషయమును కౌన్సిల్ రిజల్యూషన్ నెం.92/2022-23, తేది:31.07.2023 ద్వారా కౌన్సిల్ ముందుంచి ఆమోదం పొందినది.

విజయవాడ నగరంలో విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ 64 డివిజన్లు మరియు 3 సర్కిల్స్ గా విభజించి, ఈ మూడు సర్కిళ్లలో భూగర్భ డ్రైనేజీ మరియు నీటి సరఫరాను సంబంధిత అధికారులు నిర్వహిస్తున్నారు. దాని ఆధారంగా, ప్రాజెక్ట్ సమర్ధవంతంగా అమలు చేయడానికి మరియు పనిని వేగవంతం చేయడానికి పైన పేర్కొనబడిన G.O.Ms.No.68, Dt.19.05.2023 (అనుబంధం-1, S.No.82) రూ.228.00 కోట్లకు మంజూరు కాబడిన ప్రాజెక్టును సర్కిల్ వారీగా 3 పనులుగా విభజించబడి సంబంధిత అధికారులతో చర్చించి ప్రస్తుతం అందుబాటులో ఉన్న నెట్‌వర్క్ మరియు భవిష్యత్ అవసరాల ఆధారంగా సర్కిల్ వారీగా అంచనాలు M/s.SEGH కన్సల్టెంట్ ద్వారా తయారు చేయబడి మరియు సంబంధిత సర్కిల్స్ కు సమర్పించబడినవి. సంబంధిత ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ & సూపరింటెండింగ్ ఇంజనీర్ ద్వారా వాటిని ధృవీకరించి మరియు దిగువ వివరించిన విధంగా సర్కిల్ వారీగా అంచనాలను సమర్పించారు:

| S. No. | Name of the work | Circle | CAPEX (15th FC & AMRUT 2.0) | OPEX (VMC General Funds) | TOTAL |
|---|---|---|---|---|---|
| 1 | Providing water supply facilities like Construction of intake well, pipelines, pump sets, and ELSR, GLSR in circle-I area in Vijayawada Municipal Corporation under AMRUTH 2.0 & 15th FC Grants | 1 | 6239.00 | 624.34 | 6863.34 |
| 2 | Providing water supply facilities like Construction of intake well, WTP, pipelines, pump sets, and ELSR, GLSR including operation & maintenance of 5 years along with defect liability period of 2 years in circle-II area in Vijayawada Municipal Corporation under AMRUTH 2.0 & 15th FC Grants. | 2 | 7703.00 | 770.84 | 8473.84 |
| 3 | Providing water supply facilities like Construction of intake well, WTP, pipelines, pump sets, and ELSR, GLSR including operation & maintenance of 5 years along with defect liability period of 2 years in circle-III area in Vijayawada Municipal Corporation under AMRUTH 2.0 & 15th FC Grants | 3 | 6784.00 | 678.82 | 7462.82 |
| **TOTAL AMOUNT** (in LAKHS) | | | **20726.00** | **2074.00** | **22800.00** |

పై తెలిపిన విధముగా విజయవాడ నగరంలోని నీటి సరఫరా లేని ప్రాంతములకు, నీటి సరఫరా అందించుట కొరకు అవసరమగు పైపులైన్లు, రిజర్వాయర్లు, వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ల నిర్మాణముతో పాటు ప్రతి ఇంటికి HSC ల ద్వారా నీటి సరఫరా అందించుట కొరకు పై తెలిపిన పట్టిక నందలి అంచనాల విలువ రూ.207.26 కోట్లు, 15వ ఆర్ధిక సంఘం నిధులు & అమృత్ 2.0 మరియు రూ.20.74 కోట్లు నగరపాలక సంస్థ జనరల్ ఫండ్స్ మొత్తము **రూ.228.00 కోట్లను**

అమృత్ 2.0 పథకం ద్వారా చేపట్టుటకు అవసరమగు టెండర్లు పిలుచుటకు, గౌ॥ మేయర్ గారి ముందస్తు ఆమోదముతో ది: 07-10-2023న తీసుకున్న చర్యను ర్యాటిఫై చేయుటకు కౌన్సిల్ వారి ముందుంచడమైనది.

(Rc.CE-112173/2021)

112/406- విజయవాడ నగరపాలక సంస్థ సర్కిల్-2 పరిధిలోని 23వ డివిజన్ నందు గల అన్సారీ పార్క్ నందు ఒక పాత బిల్డింగ్ కాంప్లెక్స్ 9.10 మీ X 13.35 మీ = 121.49 చ||మీ అనగా సుమారు 1308 చ॥ అ॥ విస్తీర్ణములో మరియు ఈశ్యానములో 3.90 మీ X 3.10 మీ = 12.09 చ||మీ అనగా సుమారు 130 చ॥ అ॥ విస్తీర్ణములో గల భవనము పూర్తిగా శిధిలమై ఉన్నందున, సదరు భవనము తొలగించవలసినదిగా ఎస్టేట్ ఆఫీసర్ వారి U.O. Note Number Rc.N3-107625/2014 ది.25.09.2023న తెలియజేసినారు.

పైన తెలుపబడిన భవనములు 1941 సం॥ము నందు నిర్మింపబడి శిధిలమై మరమ్మత్తులకు పనికి వచ్చు అవకాశము లేదు కావున సదరు భవనమును తొలగించవలసిన ఆవశ్యకత వున్నది.

కావున, ఓపెన్ ఆక్షన్ పద్ధతి ద్వారా సదరు భవనమును పడగొట్టి శిధిలములను తరలించుకొనిపోవుటకుగాను మరియు రికార్డుల నుండి తొలగించుటకు కౌన్సిల్ వారి ఆమోదమునకు లోబడి గౌరవ మేయరు గారు తీసుకున్న ముందస్తు చర్యలను ధృవీకరించవలసినదిగా కౌన్సిల్ వారిని కోరడమైనది.

(Rc.E11-118144/2023)

113/407- విజయవాడ నగరపాలక సంస్థ - పి.డబ్ల్యూ.డి. గ్రౌండ్ నందు Dr.B.R.అంబేద్కర్ స్మృతివనం ప్రాజెక్టు నిర్మాణంలో భాగముగా సదరు ప్రాంగణంలో నుండి వచ్చు సీవేజీను పంపింగు ద్వారా డ్రైనేజి పంపింగు స్టేషన్ కు తరలించవలసి వున్నందున అందుపై V.C. & M.D., APIIC వారికి అందుకు సంబంధించిన అంచనా ఖర్చులు చెల్లించమని కోరగా వారు తమ లేఖ నెం.APIIC 23024/7/2023, తేది.12.06.2023 నందు వారి ప్రాజెక్టు నిధుల నుండి రూ.145.22 లక్షలు చెల్లించగలమని, నీటి సరఫరా మరియు అండర్ గ్రౌండ్ పనులు నగరపాలక సంస్థ పరిధిలోనికి వచ్చును కావున సదరు పనులు పూర్తి చేయవలసినదిగా తెలియజేసిరి.

అందుపై అండర్ గ్రౌండ్ డ్రైనేజి పంపింగ్ పైపు లైను వేయు నిమిత్తం ఈ దిగువ తెలిపిన పనికి అంచనా ఖర్చు వేయబడినది.

| Sl.No. | Name of Work | Estimate Amount (Rs. in Lakhs) |
|---|---|---|
| 1 | Providing 300mm dia Pumping Main for Sewage Pumping from Ambedkar Smruthivanam at PWD Grounds to Dornakal Road. | 86.24 |

సదరు పనిని అత్యవసరముగా చేపట్టవలసిన ఆవశ్యకత దృష్ట్యా అంచనా ఖర్చు రూ.86.24 లక్షలను APIIC వారు చెల్లించగలమని తెలియజేసిన రూ.145.22 లక్షల నుండి భరించుటకు కౌన్సిల్ వారి అనుమతికి లోబడి, పరిపాలన అనుమతి మంజూరు చేసి, టెండరు పిలుచుటకు ముందుగా గౌరవ మేయరు గారు తీసుకున్న చర్యలు ధృవీకరించవలసినదిగా కౌన్సిల్ వారిని కోరడమైనది.

(Rc.E11-114611/2023)

114/408 విజయవాడ నగరపాలక సంస్థ - పి.డబ్ల్యూ.డి. గ్రౌండ్ నందు Dr.B.R.అంబేద్కర్ స్మృతివనం ప్రాజెక్టు నిర్మాణంలో భాగముగా సదరు ప్రాంగణంలో నుండి వచ్చు సీవేజీను పంపింగు ద్వారా డ్రైనేజి పంపింగు స్టేషన్ కు తరలించవలసి వున్నందున అందుపై V.C. & M.D., APIIC వారికి అందుకు సంబంధించిన అంచనా ఖర్చులు చెల్లించమని కోరగా వారు తమ లేఖ నెం.APIIC 23024/7/2023, తేది.12.06.2023 నందు వారి ప్రోజెక్టు నిధుల నుండి రూ.145.22 లక్షలు చెల్లించగలమని, నీటి సరఫరా మరియు అండర్ గ్రౌండ్ పనులు నగరపాలక సంస్థ పరిధిలోనికి వచ్చును కావున సదరు పనులు పూర్తి చేయవలసినదిగా తెలియజేసిరి.

అందుపై అండర్ గ్రౌండ్ డ్రైనేజి పంపింగ్ పైపు లైను వేయు నిమిత్తం ఈ దిగువ తెలిపిన పనికి అంచనా ఖర్చు వేయబడినది.

| Sl.No. | Name of Work | Estimate Amount (Rs. in Lakhs) |
|---|---|---|
| 1 | Providing 300mm dia Pumping Main for Sewage Pumping from Dornakal Road to VMC DP Station. | 58.98 |

సదరు పనిని అత్యవసరముగా చేపట్టవలసిన ఆవశ్యకత దృష్ట్యా అంచనా ఖర్చు రూ.58.98 లక్షలను APIIC వారు చెల్లించగలమని తెలియజేసిన రూ.145.22 లక్షల నుండి భరించుటకు కౌన్సిల్ వారి అనుమతికి లోబడి, పరిపాలన అనుమతి మంజూరు చేసి, టెండరు పిలుచుటకు ముందుగా గౌరవ మేయరు గారు తీసుకున్న చర్యలు ధృవీకరించవలసినదిగా కౌన్సిల్ వారిని కోరడమైనది.

(Rc.E11-114612/2023)

115/409- విజయవాడ నగర పాలక సంస్థ పరిధిలో ఇతర శాఖల వారికి సంబంధించిన సర్వీసులు నగర పాలక సంస్థకు సంబంధించిన రోడ్డు మార్గము ద్వారా వెళ్ళునప్పుడు వారు నగరపాలక సంస్థకు రోడ్డు రిస్టోరేషన్ ఛార్జీలు, వి.యమ్.సి. సర్వీసులు డ్యామేజి కాకుండా చూడు నిమిత్తము సెక్యూరిటీ డిపాజిట్ (రిఫండబుల్ సెక్యూరిటీ డిపాజిట్) మరియు నగరపాలక సంస్థ రోడ్డు నందు సర్వీసు లైనుల అనుమతికి గాను వే-లీవ్ ఛార్జీలు చెల్లించవలసి ఉండును. ఇప్పటి వరకు నగరపాలక సంస్థ ఇటువంటి వే-లీవ్ ఛార్జీలపై ఎటువంటి నిర్దిష్టమైన సూచనలు లేవు.

ఇట్టి ఛార్జీల నిమిత్తం రైల్వే శాఖ వారు నగర పాలక సంస్థ వారికి ఈ క్రింది విధముగా ఛార్జీలు అమలు పరచుచున్నారు.

**Table – I**

| Sl.No. | Length of Water/Sewage pipelines crossing | Way leave charges ( in Rs.) | Supervision charges |
|---|---|---|---|
| 1 | Up to 50 m | Rs.1000/- for 35 years | Rs.45,000/- per crossing |
| 2 | More than 50 m | Rs.1000/- for 35 years | Rs.90,000/- per crossing |
| 3 | Refundable Security Deposit | Rs.5,00,000/- of Bank Guarantee | Rs.5,00,000/- of Bank Guarantee |

కావున, ఇతర శాఖల వారు, వారి సర్వీసు లైనుల కొరకు అనుమతి కోరినప్పుడు పై విధముగా ఛార్జీలు చెల్లింపు పద్ధతి పై అనుమతించుటకు, తదనుసారముగా బై-లాస్ ప్రచురించుటకు, మరియు కౌన్సిల్ వారి నిర్ణయమునకు లోబడి సదరు అంశమును ఆమోదించుటలో గౌరవ మేయరు గారు తీసుకున్న చర్యలు ధృవీకరించవలసినదిగా కౌన్సిల్ వారిని కోరడమైనది.

(Rc.E11-116445/2023)

116/410- విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం 23వ డివిజన్ గవర్నర్ పేట నందు గల ప్రకాశం రోడ్డు పాత బస్టాండ్ నుండి మ్యూజియం రోడ్డు వరకు గుంతలు పడి బాగా పాడై వాహనములు మరియు బస్సులు తిరుగుటకు చాల ఇబ్బందికరముగా ఉన్నది. సదరు రోడ్డు కమర్షియల్ ప్రాంతము నందు ఉండుట వలన అధిక ట్రాఫిక్ తీవ్రత కలిగియున్నందున స్థానిక ప్రజల ఫిర్యాదుపై వైస్ చైర్మన్ ప్రణాళిక సంఘం ఆంధ్రప్రదేశ్ మరియు శాసన సభ్యులు, విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం, శ్రీ మల్లాది విష్ణు వర్ధన్ గారు సదరు రోడ్డును అభివృద్ధి చేయుటకు వెంటనే చర్యలు తీసుకోవలసినదిగా కోరియున్నారు.

సదరు పనిని చేపట్టవలసిన ఆవశ్యకత దృష్ట్యా ఈ క్రింద తెలిపిన పనికి గాను 2023-24 SSRను అనుసరించి రూ.92.31 లక్షలకు ఖర్చు అంచనా వేయబడినది.

| Sl.No. | Name of Work | Estimate Amount (Rs. in Lakhs) |
|---|---|---|
| 1 | Improvement with BT surface with hot mix process on Prakasam road from Museum road to Eluru Road (Old Bus Stand) in 23rd Division. | 92.31 |

పైన తెలుపబడిన పనికి అగు వ్యయమును వి.యం.సి. సాధారణ నిధుల నుండి చేపట్టుటకు పరిపాలన ఆమోదం కొరకు మరియు e – ప్రొక్యూర్మెంట్ పద్దతిన టెండర్లు పిలుచుటకు అనుమతి కోరుతూ కౌన్సిల్ వారి ముందు ఉంచడమైనది.

(Rc.E11-118723/2023)

117/411- విజయవాడ నగరపాలక సంస్థ సెంట్రల్ నియోజక వర్గము లెటర్ నెం:0155/2023/ VC/State planning Board AP, Dt.16.10.2023 గల లేఖ నందు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు మరియు విజయవాడ సెంట్రల్ నియోజక వర్గ సభ్యులు శ్రీ మల్లాది విష్ణు వర్ధన్ గారు పాతపాడు పరిసర కొండ ప్రాంతములలో మైనింగ్ క్వారీయింగ్ వలన సంబంధిత హెవీ లోడు లారీలు ఇన్నర్ రింగ్ రోడ్డు మీదుగా ప్రయాణించుచూ హైదరాబాద్ – విశాఖపట్నం వైపు వెళ్ళే ప్రయాణికుల వాహనములకు ఇబ్బంది కలుగ చేయుచున్నందున ప్రత్యామ్నాయముగా 60వ డివిజన్ పాయకాపురం మరియు 1వ డివిజన్ గుణదల ప్రాంతములను కలుపుతూ ఇన్నర్ రింగ్ రోడ్డునకు సమాంతరముగా ఉన్నటువంటి డొంక రోడ్డును డిస్ట్రిక్ట్ మినరల్ ఫౌండేషన్ ట్రస్టు (DMFT) నిధులతో అభివృద్ధి చేయుటకు గాను రూ.275.00 లక్షల నిధులు మంజూరు చేయవలసినదిగా యన్.టి.ఆర్.జిల్లా కలెక్టరు గారిని కోరుచూ, సదరు ప్రతిపాదన ఆమోద తీర్మానము కొరకు కౌన్సిల్ సమావేశము నందు పొందుపరచవలసినదిగా కోరియున్నారు.

అందుపై సదరు ప్రతిపాదన పై నిర్ణయము కోరుచూ కౌన్సిల్ వారి ముందుంచడమైనది.

(Rc.E11-118732/2023)

118/412- విజయవాడ నగరము నందు వినోదము మరియు ఆహ్లాదకరమైన వాతావరణము అందించుటకు గాను నగరపాలక సంస్థ పరిధిలో గల గాంధీ హిల్ నందు వివిధ రకములైన వినోదాత్మకమైన మరియు పర్యాటకమునకు సంబంధించిన సౌకర్యాలు ఏర్పాటు చేయుటకు ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యం **(PPP)** ద్వారా అభివృద్ధి ప్రతిపాదించడమైనది. ఇందుకు అవసరమైన ఆర్థికపరమైన అంచనాలు చేయుటకు గాను నోటీసు No.**Rc.CE-107967/2023, Dt.27-05-2023** ద్వారా **Offline Tender**ని

ఆహ్వానించగా అందు **M/s. Maven Consulting, Hyderabad** వారిని **Advisory Consultants** గా ఎంపిక చేయుట జరిగినది.

ఈ ప్రాజెక్ట్ యొక్క పరిధి **(Scope)** ఈ క్రింది విధముగా యున్నది.

**BASIC / SUPPORT INFRA -** ఇప్పటికే ఉన్న టాయ్ రైలు ట్రాక్‌ను పటిష్టం చేయడం మరియు నీటి కాలువ కల్వర్టు పనులు

పవర్ / వాటర్ / టెలికాం / లైటింగ్ (ఇల్యూమినేషన్)

నిఘా వ్యవస్థ మరియు రిసెప్షన్ ఏర్పాటు చేయుట

హౌస్ కీపింగ్ & సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ పటిష్టపరుచుట.

**LEVEL 0: ENTRANCE** – బ్యాటరీతో నడిచే వాహనాలు - **4** సంఖ్యలు.

ఛార్జింగ్ స్టేషన్ / పార్కింగ్ జోన్ ఏర్పాటు చేయుట జరుగును.

**LEVEL 1: VISITOR ZONE– First Level**

- క్రాఫ్ట్ /ఖాదీ బజార్ ~ **1000** చ.అ
- రెస్టారెంట్ ~**2500** చ.అ
- వినోద సవారీలు వర్చువల్ రైడ్‌లతో సహా

  ~ **7500** చ.అ ఏర్పాటు చేయుట జరుగును.

**Second Level**

- రైలు ప్రవేశం & భర్తీ రైలు ఇంజిన్
- ఫుడ్ ఆర్కేడ్ / స్నాక్ బార్‌లు ~ **400** చ.అ
- బహుళ ప్రయోజన హాల్ ~ **2500** చ.అ

**LEVEL 2: VISTA ZONE –**

- ఫెర్రిస్ వీల్ గొండోలా ~ **75** అడుగుల డయా ~ **3000** చ.అ
- వీక్షణ / సెల్ఫీ పాయింట్ మరియు గెజిబోస్
- భద్రత కోసం ఓ రైలింగ్ ఏర్పాటు చేయుట జరుగును.

ఇందుకుగాను, **M/s. Maven Consulting, Hyderabad** వారు ప్రస్తుతము ఉన్న పరిస్థితులు, మార్కెట్ విలువలు, ఇటువంటి ప్రాజెక్ట్ యొక్క ఆదరణ, ఆదాయము మొదలైన విషయములను పరిగణనలోకి తీసుకొని ఆర్థిక అంచనాలను తయారు చేయుట జరిగినది. వారు ఇచ్చిన మూల్యాంకముల ప్రకారము పైన పేర్కొన్న ప్రాజెక్టును ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యం **(PPP)** మార్గమున **RFP** ద్వారా చేపట్టుటకు గాను అవసరమగు పత్రాలను వారు తయారు చేయుట జరిగినది.

దీనికి గాను వార్షిక అభివృద్ధి ప్రీమియం మొత్తము (ADP) ను కనిష్టముగా రూ.**18,00,000/-**గా ఖరారు చేయుచు విజయవాడ నగరపాలక సంస్థకు ఇచ్చు విధముగా Business Plan తయారు చేయడమైనది.

కావున, గాంధీ హిల్ నందు పై తెలిపిన ప్రాజెక్టు అభివృద్ధి కొరకు టెండర్ లో పాల్గొని సఫలమైన ఏజెన్సీ వారికి అప్పగించి స్కోపు లోని కంపోనేట్సు ను ఏర్పాటు చేసి **10** సంవత్సరముల

పాటు ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యం **(PPP)** ద్వారా అభివృద్ధి చేయుటకు ప్రభుత్వము వారి అనుమతి నిమిత్తము ఫైలును పంపుట కొరకు కౌన్సిల్ వారి అనుమతి కొరకు ముందుంచడమైనది.

**(**ఆర్.సి. సి.ఇ-107967/2023**)**

119/413- మిషన్ డైరెక్టర్, నేషనల్ హెల్త్ మిషన్ అండ్ కమీషనర్ ఆఫ్ ఫుడ్ సేఫ్టీ, గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ వారు విజయవాడ నగరపాలక సంస్థ నందు హెల్తీ & హైజనిక్ ఫుడ్ స్ట్రీట్ ఏర్పాటు చేయుటకు ఆమోదము తెలిపియున్నారు.

దరిమిలా విజయవాడ నగర పాలక సంస్థ నందు FSSAI వారి తెలిపిన Standard Operating Procedure on Modernization of Food streets నిబంధనలకు లోబడి సర్కిల్-I పరిధిలోని విద్యాధరపురం వద్ద ఫుడ్ స్ట్రీట్ ఏర్పాటు చేయుటకు మిషన్ డైరెక్టర్ వారికి అంగీకారము తెలుపుతూ కమీషనర్, నగరపాలక సంస్థ వారు లేఖ (Rc.No.116556 VMC/Street Food/2023, తేది.12-09-2023) ద్వారా తెలిపియున్నారు.

FSSAI వారు తెలిపిన Standard Operating Procedure on Modernization of Food Streets నిబంధనలకు లోబడి ఈ క్రింది విధముగా అంచనాలు తయారు చేయడమైనది.

| Sl. No. | Name of work | Estimate (Rs. in Lakhs) |
|---|---|---|
| 1 | Providing food stalls to Eat Street at Vidhyadharapuram, Vijayawada | 49.00 |
| 2 | Providing utility space & seating areas to Eat Street at Vidhyadharapuram, Vijayawada | 44.50 |
| 3 | Providing parking area to Eat Street at Vidhyadharapuram, Vijayawada | 42.00 |
| 4 | Providing toilet facilities to Eat Street at Vidhyadharapuram, Vijayawada | 24.50 |
| 5 | Providing Electrical facilities to Eat Street at Vidhyadharapuram, Vijayawada | 18.37 |
| | **Total** | **178.37** |

పైన తెలిపిన రూ.178.37 లక్షల అంచనా మొత్తములో రూ.100 లక్షలను మిషన్ డైరెక్టర్, నేషనల్ హెల్త్ మిషన్ అండ్ కమీషనర్ ఆఫ్ ఫుడ్ సేఫ్టీ, గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ వారు ఆర్థిక సహాయము చేయుదురు, మిగిలిన రూ.78.37 లక్షలను విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ నిధుల నుండి ఖర్చు చేయవలసి యున్నది.

విద్యాధరపురం వద్ద ఫుడ్ స్ట్రీట్ ఏర్పాటు చేయుటకు తయారు చేసిన అంచనా విలువ రూ.178.37 లక్షలకు పరిపాలన ఆమోదము కొరకు మరియు నగరపాలక సంస్థ వాటా రూ.78.37 లక్షలను సాధారణ నిధుల నుండి ఖర్చు చేయుటకు ఆమోదము కొరకు గౌరవ కౌన్సిల్ వారి ముందు వుంచడమైనది.

(Rc.E3-PD3(Parks)-118660/2023)

120/414- విజయవాడ నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయం నందలి గతంలో నిర్మాణము చేపట్టబడి నిలిచిపోయిన C+G+9 నూతన కార్యాలయ భవనం నందలి 2వ అంతస్తు నందు నగరపాలక సంస్థ లోని వివిధ విభాగముల కార్యాలయములను ఏర్పాటు చేసుకొనుటకు కౌన్సిల్ వారి తీర్మానం నెం.MC/2022-2023/541, Dt.31-01-2023 ద్వారా రూ.1.99 కోట్ల రూపాయలకు ఆమోదం పొంది పనులు చేపట్టడమైనది. ప్రస్తుతం ఆ పనులు ముగింపు దశలో నున్నవి.

ఇట్టి స్థితిలో, స్పెషల్ చీఫ్ సెక్రటరీ టు గవర్నమెంట్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్ట్మెంట్ వారు వారి మెమో నెం.2136892/C1/2023, Dt.28-08-2023 నందు ఈ విధముగా తెలియజేయడమైనది. తాడేపల్లి NH-16 సర్వీస్ రోడ్డులో, గరుడ ఎంక్లేవ్ నందు 2, 3 మరియు 5వ అంతస్తులలో ప్రస్తుతం వున్న ప్రజారోగ్య శాఖ ఇంజనీర్ ఇన్ చీఫ్ వారి కార్యాలయం నందు కార్యాలయ పనులు నిర్వహించుటకు చాలా అసౌకర్యంగా వున్నదని తెలియజేయడమైనది. కావున విజయవాడ నగర పాలక సంస్థ ప్రాంగణంలో నిర్మాణంలో నున్న భవనంలో ప్రజారోగ్య శాఖ ఇంజనీర్ ఇన్ చీఫ్ వారి కార్యాలయం ఏర్పాటు కొరకు, ప్రస్తుత మరియు భవిష్యత్ అవసరముల దృష్ట్యా 15,000 చదరపు అడుగుల విస్తీర్ణం (ఆఫీసు స్పేస్) కేటాయించవలసినదిగా ఆదేశించడమైనది. ఇందు నిమిత్తము ప్రస్తుత G.O.Ms.No.134 GAD, Dt.13-06-2016 ప్రకారం చదరపు అడుగుకు రూ.20/-చొప్పున అద్దె చెల్లించబడునని వారి మెమో నందు తెలియజేయడమైనది.

పై తెలిపిన మెమో నందలి ఆదేశముల ప్రకారం, విజయవాడ నగరపాలక సంస్థ ప్రాంగణంలో నిర్మాణంలో నున్న భవనంలో మూడవ అంతస్తు నందు 15,000 చదరపు అడుగుల విస్తీర్ణం (ఆఫీసు స్పేస్) తో ప్రజారోగ్య శాఖ ఇంజనీర్ ఇన్ చీఫ్ వారి కార్యాలయం ఏర్పాటు చేసుకొనుటకు ప్రతిపాదించడ మైనది. ఈ క్రమములో, నూతన భవనం మూడవ అంతస్తు నందు ఇంటర్నల్ పార్టిషన్లు, ఫ్లోరింగ్ మరియు పెయింటింగ్స్ మొదలగు పనులు చేపట్టవలసి వున్నది. కావున నగర పాలక సంస్థ నూతన భవనం మూడవ అంతస్తు నందు స్పెషల్ చీఫ్ సెక్రటరీ టు గవర్నమెంట్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్ట్మెంట్ వారు కోరిన విధముగా కార్యాలయ ఏర్పాటుకు ఈ క్రింది సదుపాయములతో అంచనాలు తయారు చేయడమైనది.

- ఇంటర్నల్ పార్టిషన్లు
- ఇంటీరియర్ ఫ్లోరింగ్ మరియు పెయింటింగ్స్
- శానిటేషన్ మరియు నీటి సరఫరా సదుపాయములు
- ఎలక్ట్రికల్ సదుపాయములు మరియు ఫైర్ ఫైటింగ్ సదుపాయములు.

పై సదుపాయములతో నూతన భవనము మూడవ అంతస్తు నందు కార్యాలయ ఏర్పాటు కొరకు రూ.1.98 కోట్ల రూపాయలతో తయారు చేసిన అంచనాలకు నగర పాలక సంస్థ జనరల్ నిధుల నుండి అవసరమైన పరిపాలన అనుమతి మంజూరు చేయుటకు ది.07-10-2023వ తేదీన గౌరవ మేయర్ గారి ముందస్తు అనుమతితో టెండర్లను పిలవడమైనది. సదరు పనికి సంబంధించి టెండర్లను ఈ ప్రొక్యూర్మెంట్ ద్వారా స్వీకరించుటకు టెండర్లను పిలవడమైనది.

కావున, సదరు స్పెషల్ చీఫ్ సెక్రటరీ టు గవర్నమెంట్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్ట్మెంట్ వారి మెమో కాపీలను కౌన్సిల్ వారి ముందుంచుచూ, గౌరవ మేయర్ గారి ముందస్తు అనుమతితో నగర పాలక సంస్థ నూతన భవనము మూడవ అంతస్తు నందు స్పెషల్ చీఫ్ సెక్రటరీ టు గవర్నమెంట్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్ట్మెంట్ వారి ఆదేశముల ప్రకారము, ప్రజారోగ్య శాఖ ఇంజనీర్ ఇన్ చీఫ్ వారి కార్యాలయ ఏర్పాటుకు తయారు చేసిన అంచనాలు రూ.1.98 కోట్ల రూపాయలను నగరపాలక సంస్థ జనరల్ నిధుల నుండి ఖర్చు చేయుటకు మరియు టెండర్లు పిలుచుటకు చేపట్టిన చర్యల ర్యాటిఫికేషన్ కొరకు కౌన్సిల్ వారి ముందు ఉంచడమైనది.

(Rc.E9 – 118806/2023)

121/415- డైరక్టర్ ఆఫ్ టౌన్&కంట్రీ ప్లానింగ్ వారు విజయవాడ నగరపాలక సంస్థలో పనిచేయుటకు ఈ దిగువ తెలిపిన టౌన్ ప్లానింగ్ సూపర్ వైజర్లను బదిలీ చేసియున్నారు. వారి జీత భత్యముల చెల్లింపు వివరములు దిగువన తెలియజేయడమైనది.

| వ.సంఖ్య | టౌన్ ప్లానింగ్ సూపర్ వైజరు | జీత భత్యములు చెల్లింపు విధానము |
|---|---|---|
| 1 | శ్రీ వసీం బేగ్ | ట్రెజరీ (010) నుండి చెల్లించుట జరుగుచున్నది. |
| 2 | శ్రీమతి కె.ఆశ | |
| 3 | శ్రీ మతీన్ మొహజీజ్ | |
| 4 | శ్రీ వి. రమణారెడ్డి | శ్రీకాళహస్తి మునిసిపాలిటీ నుండి O.D.బేసిస్ పై బదిలీ అయి జీత భత్యములు శ్రీకాళహస్తి మునిసిపాలిటీ నుండి చెల్లించుట జరుగుచున్నది. |
| 5 | శ్రీ ఎ.వెంకటేశ్వరరావు | జీత భత్యములు విజయవాడ నగరపాలక సంస్థ జనరల్ ఫండ్స్ నుండి చెల్లించుటకు గౌరవ కౌన్సిల్ వారి అనుమతి కావలసియున్నది. |
| 6 | శ్రీ జి. ప్రసాద్ | |

టౌన్ ప్లానింగ్ సూపర్ వైజర్ల పోస్టులు విజయవాడ నగరపాలక సంస్థకు 010 కేడర్ స్ట్రెంగ్త్ లో మూడు పోస్టులు మాత్రమే మంజూరు కాబడియున్నందున పై పట్టికలో తెలియజేసిన మొదటి ముగ్గురు టౌన్ ప్లానింగ్ సూపర్ వైజర్లకు ట్రెజరీ (010) నుండి వారి జీత భత్యములు చెల్లించుట జరుగుచున్నది.

కౌన్సిల్ తీర్మానము నెం.C.R.34, తేది.30-10-2019 ద్వారా ట్రెజరీలో విజయవాడ నగరపాలక సంస్థకు మంజూరు కాని, అప్పట్లో పని చేయుచున్న డిప్యూటీ సిటీ ప్లానర్ (డిప్యూటీ డైరక్టర్)-1, అసిస్టెంట్ సిటీ ప్లానర్-1 మరియు '8' మంది టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ లకు ఆ పోస్టులు ప్రభుత్వము వారి నుండి మంజూరు అయ్యేంతవరకు విజయవాడ నగరపాలక సంస్థ జనరల్ ఫండ్స్ నుండి చెల్లించుటకు తీర్మానము చేసియున్నారు. ఆ తీర్మానము ప్రకారము ప్రస్తుతము పని చేయుచున్న నలుగురు టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ లకు విజయవాడ నగరపాలక సంస్థ జనరల్ ఫండ్స్ నుండి జీత భత్యములు చెల్లించుట జరుగుచున్నది.

ఆ విధముగానే ప్రస్తుతము ఇక్కడ పనిచేయుచున్న టౌన్ ప్లానింగ్ సూపర్ వైజర్లు శ్రీ ఎ.వెంకటేశ్వరరావు మరియు శ్రీ జి. ప్రసాద్ లకు వారు విజయవాడ నగరపాలక సంస్థ లో జాయిన్ అయిన తేదీలు అనగా ది.06-07-2022 నుండి శ్రీ ఎ.వెంకటేశ్వర రావు మరియు ది.10-11-2022 నుండి శ్రీ జి.ప్రసాద్ లకు రాష్ట్ర ప్రభుత్వము నుండి టౌన్ ప్లానింగ్ సూపర్ వైజర్ల పోస్టులు మంజూరు అయ్యేంతవరకు విజయవాడ నగరపాలక సంస్థ జనరల్ ఫండ్స్ నుండి జీత భత్యములు చెల్లించుటకు కోరుచున్న ఆఫీసు సూచన చదవడమైనది.

(ఆర్.సి. జి9-118738/2023)

122/416- ప్రభుత్వము వారు జారీ చేసిన జి.ఓ.యం.ఎస్.నెం.113, తేది.21-10-2023లో రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు మరియు మునిసిపల్ కార్పొరేషన్ ఉద్యోగులకు, కరువు భత్యము 22.75% నుండి 26.39% వరకు పెంచుతూ, తేది.01-07-2022 నుండి తేది.31-10-2023 వరకు ప్రావిడెంట్ ఫండ్ ఖాతాలో మూడు సమాన వాయిదాల పద్ధతిలో ఏప్రిల్, 2024; జూలై, 2024 మరియు అక్టోబర్,

2024 నెలలో జమ చేయుటకుగాను మరియు నవంబర్, 2023వ నెల జీతము నుండి పెంచిన కరువు భత్యమును నగదు రూపములో చెల్లించుటకు ఉత్తర్వులు ఇచ్చినారు.

అందుపై, ప్రభుత్వము వారు జారీ చేసిన ఉత్తర్వుల నందు సూచించినట్లు విజయవాడ నగరపాలక సంస్థలోని జనరల్ ఫండ్ నుండి జీతములు పొందు అందరు మునిసిపల్ కార్పొరేషన్ ఉద్యోగులకు కరువు భత్యమును వర్తింప చేయుటకుగాను అనుమతి కొరకు మరియు రికార్డు చేయు నిమిత్తము కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవడమైనది.

(C1-120905/2015)

123/417- విజయవాడ పశ్చిమ నియోజక వర్గం, వర్క్స్ డివిజన్ – I నందు 34వ డివిజన్ నందు గల కేదారేశ్వరపేటలో లైబ్రరీ రోడ్డు పాడైపోయిన 800mm డయా PSC పంపింగ్ మెయిన్ లైన్ ను కొత్త DI పైప్ లైన్ ద్వారా వేయుటకు అంచనాలు తయారు చేయవలసినదిగా ఉన్నతాధికారులు ఆదేశించినారు.

కావున అధికారుల ఆదేశముల ప్రకారము సదరు పనికి అంచనాలు SSR 2022-23 రేట్ల ప్రకారము తయారు చేయగా రూ.64,92,000/-లు వచ్చియున్నది.

| Sl.No. | Name of Work | Estimate Amount (Rs. in Lakhs) |
|---|---|---|
| 1 | Replacement of damaged 800mm dia PSC Pumping main line with DI Pipe in Library road in Kedareswarapeta in 34th Division in Circle-I Area. | 64.92 |

అంచనా విలువ రూ.64,92,000/-లు విజయవాడ నగరపాలక సంస్థ 23-24 సాధారణ నిధుల నుండి మంజూరు చేయుటకు మరియు కౌన్సిల్ వారి ఆమోదమునకు లోబడి మేయరు గారు మంజూరు చేసిన చర్యను ర్యాటిఫై చేయవలసినదిగా కోరడమైనది.

(Rc.No.E6-107172/2023)

124/418- విజయవాడ నగరపాలక సంస్థ సర్కిల్-I పరిధి లోని 51, 53 & 54వ డివిజన్ నందు నెహ్రు బొమ్మ సెంటర్ నుంచి B.R.P రోడ్డు వరకు గల గణపతి రావు రోడ్డు బాలన్స్ వర్క్ అనగా C.C రోడ్డు వెడల్పు పెంచుట, డివైడర్ రోడ్డుకు ఇరువైపులా పెవర్ బ్లాక్స్ మరియు డ్రైన్ ఎత్తు పెంచుట మొదలగు పనులకు ఉన్నతాధికారులు అంచనాలు తయారు చేయవలసినదిగా ఆదేశించినారు.

కావున, అధికారుల ఆదేశముల ప్రకారము సదరు పనికి అంచనాలు SSR 2023-24 రేట్ల ప్రకారము తయారు చేయగా రూ.84,24,000/-లు (ఎనభై నాలుగు లక్షల ఇరవై నాలుగు వేలు) వచ్చియున్నది.

| Sl.No. | Name of Work | Estimate Amount (Rs. in Lakhs) |
|---|---|---|
| 1 | 51, 53 & 54వ డివిజన్ నందు నెహ్రు బొమ్మ సెంటర్ నుంచి B.R.P రోడ్డు వరకు గల గణపతిరావు రోడ్డు బాలన్స్ వర్క్ అనగా C.C రోడ్డు వెడల్పు పెంచుట డివైడర్ రోడ్డుకు ఇరువైపులా పెవర్ బ్లాక్స్ మరియు డ్రైన్ ఎత్తు పెంచుట. | 84.24 |
| | **మొత్తము** | **84.24** |

అంచనా విలువ రూ.84,24,000/-లు (ఎనభై నాలుగు లక్షల ఇరవై నాలుగు వేలు) విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ నిధుల నుండి మంజూరు చేయుటకు మరియు కౌన్సిల్ ఆమోదమునకు లోబడి మేయరు గారు ముందుగా మంజూరు చేసిన చర్యను ర్యాటిపై చేయవలసినదిగా కోరడమైనది.

(Rc.E6-116569/2023)

125/419- కమీషనర్ మరియు డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ పరిపాలన విభాగము వారి ఉత్తర్వుల సంఖ్య 4561427/2021/GTS/Q2-1, తేది.21-06-2021 ద్వారా 15వ ఆర్థిక సంఘము 2020-21నకు మొదటి &రెండవ విడతగా విజయవాడ నగరపాలక సంస్థ వారికి మంజూరు చేసిన నిధులలో విజయవాడ నగర పాలక సంస్థ వారి CR No.MC/2020-21, Dt.11-06-2021 ద్వారా విజయవాడ నగరంలోని 43 వ డివిజన్ నందు మంచి నీటి సరఫరా పైప్ లైన్లు వేయుటకు ప్రతిపాదన చేయుటకు మంజూరు ఇచ్చినారు. ఆ పనుల నిమిత్తము రూ.33.00 లక్షలు కేటాయించినారు.

తదుపరి ఆ పనుల కొరకు టెండరు ప్రక్రియలో పట్టిక-I నందు పేర్కొనబడిన పనికి గాను ఇ-ప్రొక్యూర్మెంట్ టెండర్ ద్వారా టెండర్ పిలిచినారు. కానీ 43 వ డివిజన్ నందు అమృత్ 24 X 7 నీటి సరఫరా పదకం క్రింద కొత్త పైప్ లైన్లు వేసియున్నారు, కావున ప్రస్తుతము ప్రతిపాదించిన పైప్ లైను పని అవసరం లేనందున పై అధికారుల సూచనల మేరకు పనిని రద్దు చేస్తూ మరియు విజయవాడ పశ్చిమ నియోజకవర్గ కొండ ప్రాంతములోని 45, 48, 51 మరియు 52వ డివిజన్లలో నీటి సరఫరా మెరుగుపరుచుటకు కొత్త GI పైప్ లైన్లు వేయుటకు 15వ ఆర్థిక సంఘము2020-21నకు (మొదటి & రెండవ విడత) నిధుల నుండి Proceedings 4561427/2021/Q2-8, తేది.17-08-2021 కమిషనర్ మరియు డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ పరిపాలన విభాగము వారి ఉత్తర్వులనందు మంజూరు కాబడిన వరుస నెం.12 పనికి బదులుగా ఈ దిగువ తెలిపిన విధముగా రివైజ్డ్ ADP మంజూరు కొరకు కమిటీ వారి ద్వారా ప్రభుత్వమువారిని కోరవలసియున్నది.

పట్టిక-I (As per sanctioned ADP)

| S.No | Description | Estimated Amount (Rs. In Lakhs) |
|---|---|---|
| 1 | Providing new water supply distribution lines in un served areas and replacement of existing old water supply distribution pipe lines of various sizes in 43rd division in circle -1 area. | 33.00 |
| | TOTAL | 33.00 |

పట్టిక-II (Revised ADP Proposals)

| S.No | Description | Estimated Amount (Rs. In Lakhs) |
|---|---|---|
| 1 | Providing G.I water supply distribution lines and replacement of old pipe lines in hill area of 45,48,51 & 52 divisions in circle -1 area.. | 33.00 |
| | Total | 33.00 |

కావున విజయవాడ నగరంలో 15వ ఆర్థిక సంఘ నిధులలో మంజూరు చేయబడిన రూ. 33.00 లక్షలలో ప్రస్తుతము విజయవాడ నగర పాలక సంస్థలోని పశ్చిమ నియోజకవర్గం లోని కొండ ప్రాంతములోని 45, 48, 51 మరియు 52వ డివిజన్లలో నీటి సరఫరా మెరుగుపరుచుటకు క్రొత్త GI పైప్ లైన్లు వేయుటకు తయారు చేయబడిన రీవైజ్ అంచనాలు రూ.33.00 లక్షల పనులకు గాను రివైజ్డ్ ADPమంజూరు కొరకు మేయర్ గారు ముందుగా మంజూరు చేసిన చర్యను ర్యాటిపై చేయవలసిందిగా కోరడమైనది.

(ఆర్.సి.ఇ6 -113952/2021)

126/420- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో 58వ డివిజన్ నందమూరి నగర్ ఎక్స్టెన్షన్ ఏరియా నందు 1500 కె.ఎల్ సామర్థ్యము గల మంచినీటి రిజర్వాయర్ నిర్మించుటకు 2022-23 SSR ను అనుసరించి 15వ ఆర్ధిక సంఘం నిధులు నందు మంజూరు కాబడిన మొత్తము రూ.330.00 లక్షలు మరియు అదనపు మొత్తము రూ.86.49 లక్షలు విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ నిధులు (**CR No.MC/2022-2023/283, Dt:31.10.2022)** నుండి మొత్తం రూ.416.49 లక్షలకు ఆమోదము పొంది e-ప్రొక్యూర్మెంట్ నందు టెండర్ ప్రక్రియ ద్వారా మెసర్స్ వి. భోగేశ్వర రావు, రిజస్టర్ కాంట్రాక్టర్ వారికి ఇచ్చిన వర్క్ ఆర్డర్ అనుసరించి పని జరుగుచున్నది.

రిజర్వాయర్ నిర్మించు సమయంలో, రిజర్వాయర్ సైటు యొక్క మట్టి నివేదిక ననుసరించి ఫౌండేషన్ డిజైన్లు మార్పు చెందడము వలన రిజర్వాయర్ రేట్లను తిరిగి మూల్యాంకనం చేయడమైనది. నిర్మింపబడుచున్న రిజర్వాయర్ యొక్క స్థల పరిస్థితులకు అనుగుణంగా మరియు టెండర్ కాంట్రాక్ట్స్ విలువ అదనపు శాతం 4.37% కారణంగా మొత్తం అదనపు ఖర్చు రూ.48.73 లక్షలు విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ నిధులు నుండి భరించవలసివున్నది.

రివైజ్డు అంచనా ఖర్చులు ఈ క్రింది పొందుపర్చబడినవి.

**Name of Work:** - Construction of 1500KL Capacity ELSR for Improvement of Water Supply in Nandamuri Nagar Extension area in 58th Division

**a.** 15వ ఆర్ధిక సంఘం నిధులు - రూ.330.00 లక్షలు

**b.** VMC సాధారణ నిధులు (as per CR No.MC/2022-2023/283,Dt:31.10.2022) - రూ.86.49 లక్షలు

**c.** మొత్తము - రూ.416.49 లక్షలు

**d.** ఇంకను అదనముగా సాధారణ నిధులు నుండి అవసరమగు మొత్తము - రూ.48.73 లక్షలు

**e.** రివైజ్డు **అంచనా మొత్తము - రూ. 465.22 లక్షలు**

పై తెలపబడిన రివైజ్డు అంచనాల ప్రకారము మంజూరు కాబడిన రూ.416.49 లక్షలకు అదనముగా అగు ఖర్చు రూ.48.73 లక్షలు విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ నిధుల నుండి మంజూరు కొరకు కౌన్సిల్ వారి అనుమతి కోరడమైనది.

(Rc.No.E11-101779/2022)

127/421- కౌన్సిల్ వారి తీర్మానము C.R.No.MC/2023-2024/288, Dt.31-07-2023 ప్రకారము ఆమోదించిన ప్రతిపాదనలను ప్రభుత్వము వారికి పంపించగా, ప్రభుత్వము వారి ఆదేశములు Memo No.1381772/UBS/2021, Dt.30-08-2023 ప్రకారము సదరు ఖర్చును జనరల్ ఫండ్స్ నుండి భరించవలసినదిగా తెలియచేసినారు.

సదరు విషయమును కౌన్సిల్ నందు ఆమోదమునకు సమర్పించడమైనది.

(Rc.U6-113395/2023)

సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ.

**విజయవాడ నగరపాలక సంస్థకు అనువర్తించబడిన 1955 హైదరాబాద్ మునిసిపల్ కార్పోరేషన్ చట్టములోని సెక్షన్-88(కె) ననుసరించి విజయవాడ సెంట్రల్ MLA శ్రీ మల్లాది విష్ణువర్ధన్ గారి ప్రతిపాదనపై స్థాయీ సంఘ సభ్యులైన 1) శ్రీమతి శకుంతలా దేవి, 2) శ్రీ గుడివాడ నరేంద్ర రాఘవ 3) శ్రీ తాటిపర్తి కొండారెడ్డి & 4) శ్రీమతి మెరకనపల్లి మాధురి గార్లచే ప్రవేశపెట్టబడిన అంశము:**

128/422- ఆధునిక భారతదేశ పురోగమనానికి ఆయన చేసిన అమూల్యమైన కృషికి గుర్తుగా భారత మాజీ ప్రధాని స్వర్గీయ శ్రీ పి.వి.నరసింహారావు గారి విగ్రహ ప్రతిష్టాపన కోసం నా నియోజక వర్గం లోని ప్రజానీకం చాలా కాలంగా కోరుతున్నారు. ఈ విగ్రహాన్ని ఆంధ్రరత్న మునిసిపల్ పార్కు ప్రాంగణం లోని బి.ఆర్.టి.ఎస్ రోడ్డు వైపు అభిముఖంగా ఉన్న ప్రదేశంలో పచ్చదనం, మొక్కల పెంపకం తగినంత లైటింగ్ వంటి సుందరీకరణతో పాటు ఏర్పాటు చేయాలని ప్రతిపాదించినారు.

కావున పైన పేర్కొన్న అంశము అనగా, భారత మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ శ్రీ పి.వి.నరసింహారావు గారి విగ్రహ ప్రతిష్టాపనతో పాటు సదరు ప్రదేశంలో పచ్చదనం, మొక్కల పెంపకం, తగినంత లైటింగ్ వగైరాలతో సుందరీకరణ అంశమును కౌన్సిల్ అజెండాలో చేర్చవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**విజయవాడ నగరపాలక సంస్థకు అనువర్తించబడిన 1955 హైదరాబాద్ మునిసిపల్ కార్పోరేషన్ చట్టములోని సెక్షన్-88(కె) ననుసరించి MLC శ్రీ మహమ్మద్ రుహుల్లా గారి ప్రతిపాదనపై స్థాయీ సంఘ సభ్యులైన 1) శ్రీమతి శకుంతలా దేవి, 2) శ్రీ గుడివాడ నరేంద్ర రాఘవ 3) శ్రీ తాటిపర్తి కొండారెడ్డి & 4) శ్రీమతి మెరకనపల్లి మాధురి గార్లచే ప్రవేశపెట్టబడిన అంశము:**

129/423- విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని 59వ డివిజన్ లో శ్రీ సి.వి.ఎస్.ద్వారకానాథ్ మరియు ఎస్.అలివేలు మంగమ్మ అనువారు R.S.No.17/P లో గల Dr.No.42-6-50/6 మరియు 42-6-50/7 లో గత 30 సంవత్సరముల నుండి అదే హౌస్ లో ఉంటూ ప్రభుత్వానికి కట్టవలసిన అన్ని రకముల పన్నులు కడుతూ జీవించుచున్నాము, మేము ఎటువంటి రిజిస్ట్రేషన్లు చేయించుకోలేదు అని, ఇప్పుడు రిజిస్ట్రేషన్లు వారి పేర్ల పైన చేయించుటకు సిఫార్సు చేయమని నా కార్యాలయమునకు అర్జీ ఇచ్చినారు. గతంలో మునిసిపల్ కార్పోరేషన్ వారు నామమాత్రపు రుసుము ప్రజల దగ్గర తీసుకుని వారికి రిజిస్ట్రేషన్ చేయించి ఇచ్చినారు. అలాగే వీరికి కూడా పైన తెలిపిన డోర్ నెంబర్ల గల ఇళ్ళను నామ మాత్రపు రుసుములు తీసుకొని రిజిస్ట్రేషన్ చేయించవలయును.

కావున సదరు విషయాన్ని పరిశీలించి తగు చర్యలు తీసుకుని వారికి ఇంటి పట్టాలు రిజిస్ట్రేషన్ చేయించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**విజయవాడ నగరపాలక సంస్థకు అనువర్తించబడిన 1955 హైదరాబాద్ మునిసిపల్ కార్పోరేషన్ చట్టములోని సెక్షన్-88 (కె) ననుసరించి కమీషనరు గారిచే ప్రవేశపెట్టబడిన అదనపు అంశములు**

***

130/424- విజయవాడ నగరపాలక సంస్థ నందు పని చేయుచున్న సిబ్బంది (ఉద్యోగులు) లలో స్వంత నివాస స్థలము లేనివారి కొరకు స్వంత నివాస యోగ్యము కలిగించుటకు మరియు విజయవాడ నగరపాలక సంస్థ ఉద్యోగులకు లాభాపేక్ష లేని ప్రాతిపదికన స్థలములను కేటాయించుటకు గాను గుణదల లోని ఆర్. ఎస్. నెం::71/1A,2,3,4,5, 73/1(P),6, 74/2,3, 82/1A,1B,2, 83/1,2,3,

93/1,2, 94/1A,1B(P),1D,2, మొత్తము ఎకర 56.63 సెంట్లు భూమిని 1996 సంవత్సరములో కొనుగోలు చేయుట జరిగినది. సదరు భూమిని అప్పటి అర్బన్ డెవలప్ మెంట్ ఆధారిటీ వారిచే ఆమోదించబడిన లేఅవుట్ నెంబరు:21/2009 ప్రకారము 100 చ. మీటర్లు, 150 చ.మీటర్లు మరియు 200 చ.మీటర్లు గా మొత్తం 711 ప్లాట్లు 3 కేటగిరీలు గా విభజించటమైనది. సదరు గుణదల ఎంప్లాయీస్ లేఅవుట్ కాలనీ అభివృద్ధికి (రోడ్లు, వీధి లైట్లు, సైడు కాలువలు మరియు డ్రైనేజి అభివృద్ధి పనులకు) అంచనా వేయబడిన ఖరీదును గౌరవ కౌన్సిల్ తీర్మానము ప్రకారము నిర్ణయించిన రేట్ల ప్రకారము ప్లాట్ల కొరకు దరఖాస్తు చేసుకున్న ఉద్యోగుల నుండి వసూలు చేసి వారికి ఎలాట్మెంట్ అయిన ప్లాట్లను రిజిస్ట్రేషన్ చేయు ప్రక్రియ జరిగినది.

మరియు మొత్తం 711 ప్లాట్ల లో విజయవాడ నగరపాలక సంస్థ ఉద్యోగులలో వివిధ కేడర్లలో పనిచేయుచున్న వారికి 641 ప్లాట్లను కేటాయించడమైనది. మిగిలిన 70 ప్లాట్లు ఈ క్రింది తెలిపిన విధముగా కలవు:

| | |
|---|---|
| **1. 100 చ. మీటర్ల ప్లాట్లు** | **39** |
| **2. 150 చ. మీటర్ల ప్లాట్లు** | **10** |
| **3. 200 చ. మీటర్ల ప్లాట్లు** | **21** |
| | -------- |
| **మొత్తం =** | **70** |
| | --------- |

పై తెలిపిన ఖాళీ ప్లాట్ల కేటాయింపు కొరకు విజయవాడ నగర పాలక సంస్థ నందు వివిధ కేటగిరీలలో పని చేయుచున్న 886 మంది ఉద్యోగులు అర్జీలు దాఖలు చేసుకొనియున్నారు. సదరు ఖాళీ ప్లాట్ల కేటాయింపు కొరకు దరఖాస్తు చేసుకున్న 886 మంది ఉద్యోగుల వివరముల జాబితాను విజయవాడ నగర పాలక సంస్థ నోటీసు బోర్డు నందు ప్రదర్శించుట జరిగినది. మరియు గతములో ప్లాట్లను పొందిన ఉద్యోగస్తులు సదరు ప్లాట్లకు మౌలిక వసతులు కల్పించవలసినదిగా కోరియున్నారు.

ది.31-07-2023 న జరిగిన కౌన్సిల్ సమావేశము నందు మిగిలిన సదరు 70 ప్లాట్లలో నివాసమునకు ఉపయోగపడు 33 ప్లాట్లను ప్రభుత్వము యొక్క అనుమతులకు లోబడి బహిరంగ వేలము వేయుటకు మరియు 37 ప్లాట్లను ప్రజోపయోగమునకు ఉపయోగించుకొనుటకు ప్రతిపాదించగా తీర్మానము నెం.MC/2023-2024/56, Dt.27-04-2023 ద్వారా ఆఫీసు వారి సూచనను ఆమోదించియున్నారు. తదుపరి సదరు తీర్మానమును ది.27-04-2023న జరిగిన కౌన్సిల్ సమావేశము నందు తీర్మానము నెంబరు CR.No.MC/2023-2024/72, Dt.31-07-2023 ద్వారా సవరించుచూ 37 ప్లాట్లను ప్రజోపయోగమునకు ఆమోదమును తెలియజేయుచూ నివాసమునకు ఉపయోగపడు 33 ప్లాట్లను ఉద్యోగస్తులకు కేటాయించుటకు తీర్మానము నెం.313, తేది.16-02-1999 ప్రకారము తగు చర్యలు చేపట్టుట కొరకు ఆఫీసు వారి ప్రియాంబులు తదుపరి సమావేశము ముందుంచవలసినదిగా సవరణ తీర్మానము చేయుట జరిగినది.

కావున గౌరవ కౌన్సిల్ వారి సవరణ తీర్మానము ప్రకారము 33 ప్లాట్లను అనగా 100 చ. మీ గా గల 13 ప్లాట్లు (Plot No: 55,125,161,172,181,184,194,195,210,228,256,257,260), 150 చ.మీ గా గల 5 ప్లాట్లు (7,15,16,17,18) మరియు 200 చ.మీ గా గల 15 ప్లాట్లు (23,88,114,189,209,225,246,248,249,269,290,324,341,355,376) విషయములో తగు నిర్ణయము కొరకు గౌరవ కౌన్సిల్ వారి ముందు ఉంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(ఆర్.సి. జి9-13312/1995)

131/425- ది.30-10-2023 న గల జాయింట్ కలెక్టర్ మరియు అదనపు జిల్లా మేజిస్ట్రేట్, ఎన్.టి.ఆర్. జిల్లా వారి లేఖ నెం.Rc.L2/2031/2023 ప్రకారము శ్రీ హజరత్ సయ్యద్ గాలిబ్ షహీద్ దర్గా, భవానీపురం వాస్తవ్యులు ఆర్.ఎస్.నెంబరు 64/1, భవానీపురం నందు నివసించు పొసెషన్ సర్టిఫికేట్ కలిగియున్నారనియు సదరు నివాసితులు బ్యాంకు లోన్లకు దాఖలు పరచగా శాశ్వత రిజిస్ట్రేషన్ కలిగిన వారికి మాత్రమే బ్యాంకు లోను మంజూరు కాగలదని తెలియజేసిన మీదట సదరు ఆర్.ఎస్.నెంబరు లో నివసిస్తున్న షుమారు 100 నివాసితులకు రిజిస్ట్రేషన్ చేయవలసినదిగా కోరియున్నారు.

కావున, జాయింట్ కలెక్టర్ మరియు అదనపు జిల్లా మేజిస్ట్రేట్, ఎన్.టి.ఆర్.జిల్లా వారు కోరిన విధంగా ఆర్.ఎస్.నెంబరు 64/1, భవానీపురం లో గ్రామకంఠముగా గల భూమి నందు నివసిస్తున్న నివాసితులకు వక్ఫ్/ప్రభుత్వ/మునిసిపల్/కమ్యూనల్ కాని ఆస్తులను రెగ్యులరైజ్/రిజిస్ట్రేషన్ చేయు విషయమై విజయవాడ నగరపాలక సంస్థకు ఎటువంటి అభ్యంతరము లేదని తెలియజేయుటకు గాను గౌరవ కౌన్సిల్ ముందు ఉంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.G5-119200/2023)

సెక్రటరీ,

విజయవాడ నగరపాలక సంస్థ.

**తేది: 31-10-2023 మంగళవారం ఉదయం గం.10-30 ని.లకు జరిగిన**

**విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ సర్వ సభ్య సమావేశపు తీర్మానములు**

**సభ్యుల హాజరు**

| | | | |
|---|---|---|---|
| 1) | **శ్రీమతి రాయన భాగ్యలక్ష్మి,** | 32) | శ్రీమతి పెనుమత్స శిరీష |
| | మేయరు మరియు సభాధ్యక్షులు. | 33) | శ్రీ చన్నగిరి రామమోహన రావు |
| | | 34) | శ్రీ వల్లూరి ఎన్.డి.ఎస్.ఎస్.మూర్తి |
| 2) | **శ్రీమతి అవుతు శ్రీశైలజ,** | 35) | శ్రీమతి బండి శివశక్తి నాగేంద్ర పుణ్యశీల |
| | డిప్యూటీ మేయరు. | 36) | శ్రీమతి బలసాని మణిమ్మ |
| | | 37) | శ్రీ బాలి గోవిందు |
| 3) | శ్రీమతి ఉద్దంటి సునీత | 38) | శ్రీ మండేపూడి ఛటర్జీ |
| 4) | శ్రీమతి అంబడిపూడి నిర్మలకుమారి | 39) | శ్రీమతి షేక్ రహమతున్నీసా |
| 5) | కుమారి భీమిశెట్టి ప్రవల్లిక | 40) | శ్రీ గుడివాడ నరేంద్ర రాఘువ |
| 6) | శ్రీ జాస్తి సాంబశివ రావు | 41) | శ్రీ యరడ్ల ఆంజనేయ రెడ్డి |
| 7) | శ్రీ కలపాల అంబేద్కర్ | 42) | శ్రీ మొహమ్మద్ ఇర్ఫాన్ |
| 8) | శ్రీ వియ్యపు అమరనాథ్ | 43) | శ్రీమతి పడిగపాటి చైతన్యా రెడ్డి |
| 9) | శ్రీమతి మెరకనపల్లి మాధురి | 44) | శ్రీ బాపటి కోటిరెడ్డి |
| 10) | శ్రీమతి చెన్నుపాటి ఉషారాణి | 45) | శ్రీమతి మైలవరపు రత్నకుమారి |
| 11) | శ్రీమతి చెన్నుపాటి కాంతిశ్రీ | 46) | కుమారి మైలవరపు మాధురీ లావణ్య |
| 12) | శ్రీమతి దేవినేని అపర్ణ | 47) | శ్రీమతి గోదావరి గంగ |
| 13) | శ్రీమతి కేశినేని శ్వేతా చౌదరి | 48) | శ్రీమతి అత్తలూరి ఆదిలక్ష్మి |
| 14) | శ్రీ పొట్లూరి శివ సాయి ప్రసాద్ | 49) | శ్రీ బుల్లా విజయకుమార్ |
| 15) | శ్రీ ముమ్మనేని వెంకట ప్రసాద్ | 50) | శ్రీ బోయి సత్యబాబు |
| 16) | శ్రీ చింతల సాంబశివ రావు | 51) | శ్రీ మరుపిళ్ళ రాజేష్ |
| 17) | శ్రీమతి ఉమ్మడిశెట్టి రాధిక | 52) | శ్రీ ఉమ్మడి వెంకటేశ్వర రావు |
| 18) | శ్రీ తంగిరాల రామిరెడ్డి | 53) | శ్రీ అబ్దుల్ అకీబ్ అర్షద్ |
| 19) | శ్రీ వెంకట సత్యనారాయణ | 54) | శ్రీ శీరంశెట్టి పూర్ణచంద్రరావు |
| 20) | శ్రీమతి మొహమ్మద్ రెహానా నాహిద్ | 55) | శ్రీ యలకల చలపతి రావు |
| 21) | శ్రీ అడపా శేషగిరి | 56) | శ్రీమతి ఇసరపు దేవి |
| 22) | శ్రీమతి పుప్పాల నరసకుమారి | 57) | శ్రీమతి మొహమ్మద్ షాహీనా సుల్తానా |
| 23) | శ్రీ తాటిపర్తి కొండారెడ్డి | 58) | శ్రీమతి ఉమ్మడి రమాదేవి |
| 24) | శ్రీ నెలిబండ్ల బాలస్వామి | 59) | శ్రీమతి అలంపూరు విజయలక్ష్మి |
| 25) | శ్రీమతి కుక్కల అనిత | 60) | శ్రీమతి యర్రగొర్ల తిరుపతమ్మ |
| 26) | శ్రీమతి బంకా శకుంతలా దేవి | | |
| 27) | శ్రీమతి వల్లభనేని రాజేశ్వరి | | **కో-ఆప్టెడ్ మెంబర్లు:** |
| 28) | శ్రీమతి కొండాయగుంట మల్లీశ్వరి | 1) | శ్రీ నందెపు జగదీష్ |
| 29) | శ్రీమతి వీరమాచనేని లలిత | 2) | శ్రీమతి టిప్పరమల్లి జమలపూర్ణమ్మ |
| 30) | శ్రీ కొంగితల లక్ష్మీపతి | 3) | శ్రీ ముసునూరు సుబ్బారావు |
| 31) | శ్రీ భీమిరెడ్డి శివ వెంకట జానా రెడ్డి | 4) | శ్రీమతి జి.సుభాషిణి |

**ఎక్స్-అఫిషియో సభ్యులు:**

| | |
|---|---|
| 1) | శ్రీ వెలంపల్లి శ్రీనివాసరావు,<br>విజయవాడ పశ్చిమ నియోజక వర్గపు శాసన సభ్యులు. |
| 2) | శ్రీ మల్లాది విష్ణువర్ధన్, విజయవాడ మధ్య నియోజక వర్గపు శాసన సభ్యులు. |
| 3) | శ్రీ యం.డి. రుహుల్లా, శాసన మండలి సభ్యులు. |

సభకు గౌరవ మేయరు శ్రీమతి రాయన భాగ్యలక్ష్మి గారు అధ్యక్షత వహించినారు.

| *వరుస నెం. / తీర్మానము నెం.* | *తీ ర్మా న ము* |
|---|---|
| 1/295 | ధృవీకరించడమైనది. |
| 2/296 | ప్రశ్నలు – జవాబులు. |
| 3/297 | ఆఫీసు సూచన ఆమోదించడమైనది. |
| 4/298 | ఆఫీసు సూచన ఆమోదించడమైనది. |
| 5/299 | ఆఫీసు సూచన ఆమోదించడమైనది. |
| 6/300 | ఆఫీసు సూచన ఆమోదించడమైనది. |
| 7/301 | ర్యాటిఫై చేయడమైనది. |
| 8/302 | ఆఫీసు సూచన ఆమోదించడమైనది. |
| 9/303 | ఎస్టేట్ సెక్షన్ వారి యొక్క రిమార్కులతో తదుపరి సమావేశము నందుంచవలసినదిగా తీర్మానించడమైనది. |
| 10/304 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 11/305 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 12/306 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 13/307 | గడప గడప కార్యక్రమములో సదరు పనిని పూర్తి చేయటం జరుగుచున్నదని తెలియజేయడమైనది. |
| 14/308 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 15/309 | R&B డిపార్టుమెంటు వారికి రిఫర్ చేయడమైనది. |
| 16/310 | Horticulture Section వారు పరిశీలించి తగు చర్యలు తీసుకోవలసినదిగా తీర్మానించడమైనది. |
| 17/311 | EE-II గారు పరిశీలించి తగు చర్యలు తీసుకోవలసినదిగా తీర్మానించడమైనది. |
| 18/312 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 19/313 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 20/314 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 21/315 | ఎస్టేట్ సెక్షన్ వారి యొక్క రిమార్కులతో తదుపరి సమావేశము నందుంచవలసినదిగా తీర్మానించడమైనది. |
| 22/316 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |

| | |
|---|---|
| 23/317 | స్థానిక కార్పొరేటర్ గారి కోరిక మేరకు బై-పాస్ సబ్-వే నుండి బందరు రోడ్డునకు వెళ్ళు మార్గములో ఉన్న పార్కు నందు విగ్రహ నిర్మాణమునకు అనుమతి ఇచ్చుచూ తీర్మానించడమైనది. |
| 24/318 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 25/319 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 26/320 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 27/321 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 28/322 | సదరు పనికి వర్కు ఆర్డరు ఇవ్వడమైనదని తెలియజేయడమైనది. |
| 29/323 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 30/324 | ఆఫీసు వారు పరిశీలించి తగు చర్యలు తీసుకోవలసినదిగా తీర్మానించడమైనది. |
| 31/325 | ఆఫీసు వారు పరిశీలించి తగు చర్యలు తీసుకోవలసినదిగా తీర్మానించడమైనది. |
| 32/326 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 33/327 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 34/328 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 35/329 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 36/330 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 37/331 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 38/332 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 39/333 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 40/334 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 41/335 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 42/336 | సదరు ప్రాంతములో బందరు రోడ్డునకు దగ్గరలో ఉన్న పార్కు నందు విగ్రహము నిర్మించుటకు అనుమతి ఇచ్చుచూ తీర్మానించడమైనది. |
| 43/337 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 44/338 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 45/339 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 46/340 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 47/341 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 48/342 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 49/343 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 50/344 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 51/345 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 52/346 | ఆఫీసు వారు పరిశీలించి తగు చర్యలు తీసుకోవలసినదిగా తీర్మానించడమైనది. |
| 53/347 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 54/348 | రోడ్డు పూర్తి అయిన పిదప పేరు పెట్టుటకు తగు చర్యలు తీసుకోవలసినదిగా తీర్మానించడమైనది. |
| 55/349 | స్థానిక ప్రజల కోరిక మేరకు సదరు ప్రాంతమును మోడల్ పార్కుగా అభివృద్ధి చేయవలసినదిగా తీర్మానించడమైనది. |

| | |
|---|---|
| 56/350 | బెంజి సర్కిల్ ప్రాంతములో పార్కు వద్ద "కాకాని వెంకటరత్నం" గారి విగ్రహము పెట్టుటకు తీర్మానించడమైనది. |
| 57/351 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 58/352 | Chief Medical Officer of Health వారికి రిఫర్ చేయడమైనది. |
| 59/353 | నగరములో ఇళ్ళు లేని అర్హులైన పేదలందరికీ రాష్ట్ర ప్రభుత్వం ఇళ్ళ స్థలాల కేటాయింపులు చేయుచున్నదని తెలియచేయుచూ తీర్మానించడమైనది. |
| 60/354 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 61/355 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 62/356 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 63/357 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 64/358 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 65/359 | ఆఫీసు వారు పరిశీలించి తగు చర్యలు తీసుకోవలసినదిగా తీర్మానించడమైనది. |
| 66/360 | ఆఫీసు వారు పరిశీలించి తగు చర్యలు తీసుకోవలసినదిగా తీర్మానించడమైనది. |
| 67/361 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 68/362 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 69/363 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 70/364 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 71/365 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 72/366 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| | **అదనపు అంశములు (u/s.88J):** |
| 73/367 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 74/368 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 75/369 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 76/370 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 77/371 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 78/372 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 79/373 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 80/374 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 81/375 | ఆఫీసు వారు పరిశీలించి తగు చర్యలు తీసుకోవలసినదిగా తీర్మానించడమైనది. |
| 82/376 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 83/377 | ఆఫీసు వారు పరిశీలించి తగు చర్యలు తీసుకోవలసినదిగా తీర్మానించడమైనది. |
| 84/378 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 85/379 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 86/380 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 87/381 | ఆఫీసు వారు పరిశీలించి తగు చర్యలు తీసుకోవలసినదిగా తీర్మానించడమైనది. |
| 88/382 | ఆఫీసు వారు పరిశీలించి తగు చర్యలు తీసుకోవలసినదిగా తీర్మానించడమైనది. |
| 89/383 | ఆఫీసు వారు పరిశీలించి తగు చర్యలు తీసుకోవలసినదిగా తీర్మానించడమైనది. |
| 90/384 | G.O. రికార్డు చేస్తూ తగు చర్యలు తీసుకొనబడునని తెలియచేయడమైనది. |

| | |
|---|---|
| 91/385 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 92/386 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 93/387 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 94/388 | ఆఫీసు వారు పరిశీలించి తగు చర్యలు తీసుకోవలసినదిగా తీర్మానించడమైనది. |
| 95/389 | ఆఫీసు వారు పరిశీలించి తగు చర్యలు తీసుకోవలసినదిగా తీర్మానించడమైనది. |
| 96/390 | ఆఫీసు వారు పరిశీలించి తగు చర్యలు తీసుకోవలసినదిగా తీర్మానించడమైనది. |
| 97/391 | ఆఫీసు వారు పరిశీలించి తగు చర్యలు తీసుకోవలసినదిగా తీర్మానించడమైనది. |
| 98/392 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 99/393 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 100/394 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 101/395 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 102/396 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 103/397 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 104/398 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 105/399 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 106/400 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 107/401 | VAS గారు తగు చర్యలు తీసుకొనవలసినదిగా తీర్మానించడమైనది. |
| 108/402 | సీతారాంపురం సిగ్నల్ కూడలిని "భగవాన్ శ్రీ సత్య సాయి సర్కిల్" గా నామకరణం చేయుటకు ఆమోదించడమైనది. |
| 109/403 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 110/404 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 111/405 | ర్యాటిఫై చేయడమైనది. |
| 112/406 | ర్యాటిఫై చేయడమైనది. |
| 113/407 | ర్యాటిఫై చేయడమైనది. |
| 114/408 | ర్యాటిఫై చేయడమైనది. |
| 115/409 | ర్యాటిఫై చేయడమైనది. |
| 116/410 | ఆఫీసు సూచన ఆమోదించడమైనది. |
| 117/411 | ఆఫీసు సూచన ఆమోదించడమైనది. |
| 118/412 | గాంధీ హిల్ నందు PPP పద్ధతిలో అభివృద్ధి కొరకు ప్రతిపాదనను ప్రభుత్వము వారి ఆమోదము కొరకు, సదరు గాంధీ హిల్ అభివృద్ధి కమిటీ వారు సూచించిన విధముగా తదుపరి సమావేశము నందు ఉంచవలసినదిగా తీర్మానించడమైనది. |
| 119/413 | ఆఫీసు సూచన ఆమోదించడమైనది. |
| 120/414 | ర్యాటిఫై చేయడమైనది. |
| 121/415 | ఆఫీసు సూచన ఆమోదించడమైనది. |
| 122/416 | రికార్డు చేయడమైనది. |
| 123/417 | ర్యాటిఫై చేయడమైనది. |
| 124/418 | ర్యాటిఫై చేయడమైనది. |
| 125/419 | ర్యాటిఫై చేయడమైనది. |

| | |
|---|---|
| 126/420 | ఆఫీసు సూచన ఆమోదించడమైనది. |
| 127/421 | ఆఫీసు సూచన ఆమోదించడమైనది. |
| | **అదనపు అంశములు (U/s.88K):** |
| 128/422 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 129/423 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 130/424 | గత కౌన్సిల్ సమావేశములో సవరణ తీర్మానము ప్రకారము సర్వీసులో ఉన్న అప్లికేషన్ సీనియారిటీ లిస్టును పరిగణన లోనికి తీసుకుని రిజిస్ట్రేషన్ ప్రక్రియ మొదలుపెట్టవలయును. ఉద్యోగస్తుల క్యాడర్ ను పరిగణన లోనికి తీసుకుని, ప్లాట్లను 100 చ.మీ.; 150 చ.మీ.; 200 చ.మీ.లుగా విభజించుచూ ఒక చ.మీ.కు రూ.271.50 పైసలు లేక ఒక చ.గ. కు రూ.227.00 లుగా రేటు నిర్ణయించుచూ తీర్మానము నెం.313, ది.16-02-1999 నందు నిర్ణయించబడిన రేటు ప్రకారము ప్లాట్లు రిజిస్ట్రేషన్ చేయవలసినదిగా తీర్మానించడమైనది.<br>గౌరవ ప్రతిపక్ష నాయకులు, స్థలములు తీసుకొనుటకు నిరాకరించిన వారి స్థానములో సీనియారిటీ లిస్టులో తదుపరి వున్న వారికి ఎలాట్మెంట్ చేయవలసినదిగా తెలిపియున్నారు.<br>స్థలాల కేటాయింపు కొరకు శ్రీ ఎస్.రమేష్, వర్కు ఇన్స్పెక్టర్, మరికొందరి యొక్క విజ్ఞప్తిని పరిశీలించి తగు చర్యలు తీసుకోవలసినదిగా తీర్మానించడమైనది. |
| 131/425 | ఆఫీసు సూచన ఆమోదించడమైనది. |

గౌరవ మేయరు గారి ప్రకటనతో మధ్యాహ్నం గం.03-30 ని.లకు సమావేశము ముగిసినది.

సం./- రాయన భాగ్యలక్ష్మి,
మేయరు మరియు సభాధ్యక్షులు,
విజయవాడ నగరపాలక సంస్థ.

//నకలు//

సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ.